అప్పన్న సన్నిధిలో రథసప్తమి వేడుకలు

శ్రీసూర్యనారాయణుని జయంతి రథసప్తమిని శుక్రవారం సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ఈశాన్య దిక్కున బేడా మండపంలో గంగావంశీయ చక్రవర్తి నిర్మించిన రాతిరథంపై అధిష్ఠింపజేశారు. పంచామృతాలతో, పవిత్ర గంగధార జలాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారిని సర్వ స్వర్ణాభరణాలతో వివిధ రకాల పరిమళభరిత పుష్పమాలికలతో అలంకరించి మంత్రపుష్పం, మంగళాశాసనం, నీరాజనాలతో రథసప్తమి ఉత్సవం పూర్తిచేశారు. - వార్త I పేజీలో

నిరసన స్వరం



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నగరంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికవర్గం. - వార్త I పేజీలో



బీచ్‌లో సూర్య నమస్కారం



సూర్యప్రభ వాహనంపై స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

నేటి నుంచే శంఖారావం

ఉమ్మడి జిల్లాలో ప్రారంభం కానున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పర్యటన

తొలిరోజు పురుషోత్తపురం, చిట్టివలసల్లో సభలు

- 18న అప్పుఘర్, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, గోపాలపట్నంలలో...
- 19న బిర్లా జంక్షన్, గాజువాక లంకా మైదానంలో...
- ఏర్పాట్లలో నేతల నిమగ్నం





కృష్ణరాయపురం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సభకు ఏర్పాట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): **తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'శంఖారావం' పేరుతో చేపట్టిన యాత్ర శనివారం నుంచి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ప్రారంభం కానున్నది.**

తొలిరోజైన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని పురుషోత్తపురంలో జరిగే సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు భీమిలి నియోజకవర్గ పరిధిలోని చిట్టివలస జూట్ మిల్లు మైదానానికి చేరుకుంటారు. అక్కడ సభ ముగిసిన అనంతరం నగరానికి చేరుకుని విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలోని అప్పుఘర్ వద్ద బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అప్పుఘర్ వద్ద గల గాదిరాజు ప్యాలెస్ సమీపాన, రెండు గంటలకు విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటుచేసే సభల్లో పాల్గొంటారు. అక్కడ నుంచి సాయంత్రం ఐదు గంటలకు విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గోపాలపట్నం పెట్రోల్ బంకు సమీపాన వెంకటాపురంలో నిర్వహించనున్న సభలో పాల్గొంటారు. ఆదివారం రాత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని బిర్లా జంక్షన్ సమీపాన గల హోండా షోరూమ్ వద్ద బస చేస్తారు. ఈనెల 19వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గాజువాక లంకా మైదానంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తారు. తరువాత అనకాపల్లి జిల్లా పర్యటనకు బయలుదేరి వెళతారు. గత ఏడాది నారా లోకేశ్ యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఆయన తన పాదయాత్రను డిసెంబరు 18న గాజువాక వద్ద ముగించారు. అదే నెల 20వ తేదీన విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అయితే విశాఖ జిల్లాలో గాజువాక తప్ప మిగిలిన నియోజకవర్గాల్లో, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లోకేశ్ పాదయాత్ర జరగలేదు. ఉత్తరాంధ్రతో పాటు పాదయాత్రలో పర్యటించిన నియోజక వర్గాల్లో 'శంఖారావం' పేరుతో లోకేశ్ సభలు నిర్వహిస్తున్నారు. ఇచ్ఛాపురం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించిన ఆయన... ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో యాత్ర పూర్తిచేసుకుని శనివారం మధ్యాహ్నం విశాఖ జిల్లాలోకి ... మిగతా 6వ పేజీలో

నగరంలో ఐపీఎల్ మ్యాచ్‌లు?

- ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఫిబ్రవరి 16: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కొన్ని మ్యాచ్‌లకు విశాఖ ఆతిథ్యమిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ టోర్నీలో భాగంగా పీఎం పాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా రెండు లేదా మూడు మ్యాచ్‌లు జరిగే సూచనలు ఉన్నాయి. ఇక్కడ ఆడేందుకు ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు ఆసక్తి చూపుతున్నట్టు తెలిసింది. ఇటీవల భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ యంత్రాంగం ఏసీఏ-వీడీసీఏ స్టేడియాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేసినట్టు సమాచారం. తొలుత కేవలం ప్రాక్టీస్‌కు మాత్రమే వినియోగించుకోవడానికి ఆసక్తి చూపిన ఢిల్లీ క్యాపిటల్స్ ప్రతినిధులు ఇక్కడి సదుపాయాలు చూసి మ్యాచ్‌లు ఆడాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడే రెండు మ్యాచ్‌లకు పీఎం పాలెం స్టేడియం వేదికగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే చెన్నై సూపర్‌కింగ్స్ కూడా ఇక్కడ మ్యాచ్‌లు ఆడేందుకు ఆసక్తి చూపుతోందని సమాచారం. ఐపీఎల్ షెడ్యూల్ ఒకటి, రెండు రోజుల్లో ఖరారు కానుంది. కాగా 2012లో డెక్కన్ చార్జర్స్, 2015లో సన్‌రైజర్స్ హైదరాబాద్, 2016లో ముంబై ఇండియన్స్ జట్లు ఆడిన మ్యాచ్‌లకు ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా నిలిచింది.

గెడ్డ భూమి కబ్జా

పక్కనే ఉన్న డి.పట్టా భూములు కూడా...

- విలువ రూ.120 కోట్లు
- తెర వెనుక వైసీపీ నేతలు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



ఆక్రమిత స్థలంలో ఫెన్సింగ్ వేసేందుకు పోల్స్ ఏర్పాటు

ఆనందపురం ఫిబ్రవరి 16: **ఆనందపురం మండలం వేములవలస పంచాయతీ పరిధిలో సుమారు రూ.120 కోట్ల విలువైన పది ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అధికార పార్టీ అండదండలతో ఒక ముఠా రంగంలోకి దిగింది. మూడు రోజులుగా భూములు చదును చేసే కార్యక్రమం సాగుతున్నా రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తోంది.**

వేములవలస రెవెన్యూ గ్రామం సర్వే నంబర్లు 123, 128, 129ల్లో గెడ్డ వాగు ఉంది. 129లో వాగుతో పాటు చెరువు ఉండేది. వర్షం కురిసినప్పుడు చుట్టుపక్కల గల కొండల పైనుంచి నీరు ఈ గెడ్డ ద్వారా గంభీరం జలాశయంలో చేరుతుంది. జాతీయ రహదారి పక్కనే గల ఈ గెడ్డ భూమిపై ల్యాండ్ మాఫియా కన్ను పడింది. మంచి రేటు వస్తుందని యంత్రాలను ఉపయోగించి చదును చేయిస్తుంది. ఈ గెడ్డ గనుక లేకుంటే ఆనందపురం, వేములవలస, గంభీరం ప్రాంతాలు గట్టి వర్షం కురిసినప్పుడు ముంపునకు గురయ్యే ప్రమాదముంది. ఇంత ప్రమాదముందని తెలిసినా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆక్రమణదారులు భారీ యంత్రాలతో చకచకా గెడ్డ వాగును కప్పేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ భూమితో పాటు పక్కనే ఉన్న 307 సర్వే నంబరులో పేదలకు ఇచ్చిన చెందిన 15 ఎకరాల డి.పట్టా భూములను కూడా ఆక్రమించుకుంటున్నారు. ఆ భూమికి సంబంధించిన వారు ప్రశ్నిస్తే... దిక్కున్నచోట చెప్పుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో బాధితులు కొందరు జిల్లా కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఈ ఆక్రమణల వెనుక వైసీపీ నేతలు ఉన్నారంటున్నారు. జేసీబీలు, లారీలను ఉపయోగించి భారీగా పనులు జరుగుతున్నా అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడానికి అదే కారణమని ... మిగతా 6వ పేజీలో

అచ్యుతాపురంలో నాగబాబు నివాసం

సిబ్బంది కోసం పక్కనే మరో పది గృహాలు అద్దెకు...

- అనకాపల్లిలో పార్టీ జిల్లా కార్యాలయం
- అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి నాగబాబు పోటీ చేయనున్నారని సమాచారం



అచ్యుతాపురంలో నాగబాబు నివాసం ఉండబోతున్న గృహం

అచ్యుతాపురం (అనకాపల్లి జిల్లా), ఫిబ్రవరి 16: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అచ్యుతాపురంలో నివాసం ఉండడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఇల్లు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అచ్యుతాపురం నుంచి గాజువాక వెళ్లే రహదారిలో రామన్నపాలెం వద్ద ఎస్‌టీబీఎల్ లేఅవుట్ ఉంది. దీనిని ఆనుకొని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్ ఇటీవల నూతనంగా గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ భవనం కింద భాగంలో నాగబాబు నివాసం ఉండడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా ఎస్‌టీబీఎల్ లేఅవుట్‌లో సుమారు పది గృహాలను అద్దెకు తీసుకున్నారు. ఎన్నికల కార్యకలాపాలన్నీ అచ్యుతాపురం ... మిగతా 6వ పేజీలో

దక్కని ఆసరా

సీఎం బటన్ నొక్కి మూడు వారాలైనా చాలామంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాని నగదు

- వేలాది మంది నిరీక్షణ
- నిధుల విడుదలలో జాప్యం
- సంబంధిత అధికారుల చుట్టూ డ్వాక్రా సభ్యుల ప్రదక్షిణలు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) **'వైఎస్ఆర్ ఆసరా' పథకానికి సంబంధించిన నిధులు చాలా మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటికీ జమ కాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత నెల 23న అనంతపురం జిల్లా ఉరవకొండలో నిర్వహించిన సభలో 'ఆసరా' నిధుల విడుదలకు బటన్ నొక్కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉరవకొండలో బటన్ నొక్కితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి నిధులు జమ అవుతాయంటూ పేర్కొన్నారు. కానీ, సీఎం బటన్ నొక్కి 25 రోజులు కావస్తున్నా వేలాది మందికి ఇప్పటికీ నిధులు అందలేదు.**

ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఈ నిధులు జమ అవుతాయో లేదోనన్న ఆందోళనను లబ్ధిదారులు వ్యక్తంచేస్తున్నారు. ప్రతిరోజూ బ్యాంకులు, స్వయం సహాయక సంఘాల సహాయకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతోందని వాపోతున్నారు. గ్రామాల్లో అయితే లీడర్లు, యానిమేటర్ల ఇళ్లకు వెళ్లి...తమకు డబ్బులు ఎందుకు పడలేదంటూ నిలదీస్తున్నారు. 'ఆసరా' పేరుతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు నియోజకవర్గాల్లో పెద్దఎత్తున ఉత్సవాలు కూడా నిర్వహించారు. ఆయా సభలకు స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలను తరలించారు. కానీ, డబ్బులు మాత్రం జమ కావడం లేదు.

2.59 లక్షల మంది లబ్ధిదారులు

జిల్లాలో 2,59,231 మంది లబ్ధిదారులకు రూ.177.52 కోట్లు విడుదల చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే దాదాపు సగం మందికి ఇప్పటికీ డబ్బులు జమ కాలేదని చెబు తున్నారు. కొద్దిరోజుల్లో ఖాతాలకు జమ అవుతాయని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అధికారులు చెబు తున్నారు. అయితే డబ్బులు రానప్పుడు అధికార పార్టీ నాయకులు ఏర్పాటుచేసే సమావేశాలకు ఎందుకు పిలుస్తున్నారని పలువురు మహిళలు ప్రశ్నిస్తున్నారు.

బటన్ నొక్కే అన్ని పథకాలదీ ఇదే పరిస్థితి

సీఎం జగన్ బటన్ ఎప్పుడు నొక్కినా..ఆ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో చేరేందుకు సమయం పడుతూ వస్తోంది. ఒక్కోసారి రెండు నెలలు పట్టిన సందర్భాలు ఉన్నాయి. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేదోడు.. ఇలా పథకం ఏదైనా...లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు పడేందుకు సమయం పడుతోంది. ఒక్కోసారి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఆయా పథకాలకు ... మిగతా 6వ పేజీలో

బీచ్‌లో ఇష్టారాజ్యంగా పనులు



- తెర వెనుక వైసీపీ పెద్దలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): భీమిలిలో బీచ్‌ను ఆనుకొని వైసీపీ నేతలు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. గతంలో అక్కడ ఒక రొయ్యల హేచరీ ఉండేది. జిరాయితీ భూమి కాగా దానిని వైసీపీ నేతలు కొనుగోలు చేశారు. తీరంలో ఎలాంటి నిర్మాణాలు చేయడానికి వీల్లేదు. దాంతో కోస్తా నియంత్రణ మండలి జోన్(సీఆర్‌జెడ్) అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేస్తుంది. 2019లో సీఆర్‌జెడ్ కొత్త చట్టం తెచ్చినప్పటికీ రాష్ట్రంలో అది ఇంకా అమలు కాలేదు. 2011లో చేసిన చట్టమే అమలులో ఉంది. దాంతో ఈ స్థలంలో నిర్మాణాలకు అనుమతులు రాలేదని తెలిసింది. అయినప్పటికీ వెనక్కి తగ్గకుండా బీచ్‌ను కూడా కలిపేసుకొని ప్రహరీ నిర్మిస్తున్నారు. కొనుగోలు చేసిన జిరాయితీ భూమి కంటే అధిక విస్తీర్ణంలో యంత్రాలతో పనులు చేస్తున్నారు. ఎవరైనా తీరంలో చిన్న నిర్మాణం చేపడితే అడ్డం పడే అధికారులు అక్కడ మూడు వారాలుగా పనులు జరుగుతున్నా కన్నెత్తి చూడడం లేదు. కెరటాలు తాకేంత వరకు భూమి తమదే అన్నట్టుగా పనులు చేస్తున్నారు. తక్షణమే జిరాయితీ భూమికి సరిహద్దులు నిర్ణయించి, ఆ మేరకే పనులు చేసుకునేలా ఆంక్షలు విధించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఎన్నికల ఏర్పాట్లు దాదాపు పూర్తి

- సీఈవోకు వివరించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్‌లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్‌అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఫకీరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1,941 కేంద్రాల్లో ఫర్నిచర్, తాగునీరు, తదితర ఏర్పాట్లన్నీ పూర్తిచేశామన్నారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలపై దృష్టి : డీఈఓ

పద్మనాభం, ఫిబ్రవరి 16 : విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ ఎల్. చంద్రకళ సూచించారు. శుక్రవారం ఆమె వెంకటాపురం, బీఆర్ తాళ్లవలస, భీమిలి మండలంలోని మజ్జిపేట పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను పెంచుకునేలా తర్ఫీదు ఇవ్వాలన్నారు. అలాగే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.

వైసీపీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వినతి

భీమునిపట్నం, ఫిబ్రవరి 16 : పట్టణంలోని వైసీపీ నాయకులు భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనరు కనకమహాలక్ష్మిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. శుక్రవారం ఆయన జోనల్ కార్యాలయంలో జడ్సీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3వ వార్డు సర్వే నంబరు 1517లో వైసీపీ నాయకులు భూకబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే టౌన్ సర్వే నంబరు 1522 పూర్తిగా సీఆర్‌జడ్ పరిధిలోకి వస్తుందని, ఆ జోన్‌లో ఏ విధమైన కట్టడాలు, నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు చెబుతున్నా.. పెద్ద ఐరన్ బీమ్‌లతో బలమైన కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

కమనీయం అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, ఫిబ్రవరి 16 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం కమనీయంగా సాగింది. వేకువజామున స్వామివారికి సుప్రభాతాది ప్రభాత సేవలు జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ఆలయ పురాతన రాతి రథంపై అధిష్ఠింపజేసి తొలుత రథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆదే వేదికపై 9.30 గంటలకు భక్తుల గోత్రనామాలతో అర్చకులు సంకల్పించి, పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనం, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. కాగా ఈఓ సింగల శ్రీనివాసమూర్తి శుక్రవారం కృష్ణాపురం నృశింహవనంలో రథసప్తమి సందర్భంగా భక్త బృంద ముద్రించిన 'ఆదిత్య హృదయం' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యప్రదాత సూర్యభగవానుడని, ఆయన కటాక్షంతో అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు ఉండాలని కోరారు.



శంఖారావం సభకు ఏర్పాట్లు పూర్తి

- నేడు చిట్టివలసలో లోకేశ్ సభ
- తరలిరానున్న పార్టీ శ్రేణులు

తగరపువలస, ఫిబ్రవరి 16 : చిట్టివలసలోని బంతాట మైదానంలో శనివారం జరిగే శంఖారావం సభకు నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరు కానుండడంతో ఏర్పాట్లు భారీగా చేపట్టారు. శుక్రవారం రాత్రి సభా ఏర్పాట్లును పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నాయకులు గంటా నూకరాజు, 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి, భీమిలి మండల అధ్యక్షుడు రాజు, సీనియరు నాయకులు గాడు అప్పలనాయుడు, పిట్ట సురేష్, తమ్మిన సూరిబాబు,4వ వార్డు అధ్యక్షుడు పాసి నరసింగరావు, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు విలేకరులతో మాట్లాడుతూ పెందుర్తిలో సభ జరిగిన తరువాత లోకేశ్ ఇక్కడికి వస్తారన్నారు. ముందుగా కె.నగరపాలెం జంక్షన్ నుంచి వార్డు అధ్యక్షుడు పాసి నర్సింగరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, జనసేన కార్యకర్తలు సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వానపల్లి సత్య, గరే సదానంద పాల్గొన్నారు.


బంతాట మైదానంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

కొమ్మాది : చిట్టివలసలో జరిగే శంఖారావం సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె వార్డులోని తన కార్యాలయం ఆవరణలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దె దించాలన్న సంకల్పంతో లోకేశ్ శంఖారావం సభ నిర్వహిస్తున్నారని, దీనికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నమ్మి శ్రీను, బోయి రమాదేవి, ఈగలరవి కుమార్ పాల్గొన్నారు.

పద్మనాభం (రూరల్) : శంఖారావం సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల మహిళ అధ్యక్షురాలు బొదల పావని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె అనంతవరం, పెంట, కొవ్వాడ, గంధవరం గ్రామాల్లో పర్యటించారు. ఆమెతో పాటు పార్టీ నాయకులు బొదల గౌరీశంకర్,తాతాజీ, బాలాజీ, రమణ, అప్పారావు ఉన్నారు. కాగా మాజీ ఎంపీపీ కాళ్ల పద్మ, నగేష్‌కుమార్ దంపతులు టీడీపీలో చేరనున్నారు. చిట్టివలసలో జరిగే శంఖారావం సభలో వారు పార్టీలో చేరనున్నట్టు తెలిసింది. వారితో పాటు 22 పంచాయతీల నుంచి వందల మంది వైసీపీ కార్యకర్తలు కూడా టీడీపీలో చేరనున్నట్టు సమాచారం.

106 (2) జీవో రద్దు చేసే వరకు పోరాటం

ఆనందపురం, ఫిబ్రవరి 16 : పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 106(2) జీవోను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని లారీ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం వారు దుక్కవానిపాలెం లారీ చెక్ పోస్ట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొట్టకూటి కోసం డ్రైవర్ల వృత్తి చేపట్టి ఎన్నో కష్టమైన పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలకు తమను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే లారీ డ్రైవర్లకు పదేళ్ల జైలు, రూ. 7 లక్షల జరిమానా విధించడం సరికాదని తెలిపారు. కేంద్రం తక్షణమే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీను, కార్యదర్శి కోరాడ శ్రీను, క్యాషియర్ రెడ్డి శ్రీరాములు, పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన నృసింహవనంలో కొలువుదీరిన ఆదిత్యుడ్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుండే నగరం నలుమూలలుతో పాటు జిల్లా శివారు ప్రాంతాల నుంచి అనేక మంది తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ ప్రాంగణమే కాకుండా సమీపరోడ్డు కూడా రద్దీగా మారింది. అర్చకులు తొలుత సూర్యుని విగ్రహాన్ని శుభ్రపరిచి లోక కల్యాణార్థం అనే సంకల్పంతో నూతన వస్త్రధారణ చేసి, షోడశోపచారాలు సమర్పించారు. సౌరం, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పఠించి అర్చనలు చేశారు. ఈఓ శ్రీనివాసమూర్తి సకుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు పదివేల మంది భక్తులు సూర్యదేవుని దర్శించుకున్నట్టు అధికారుల అంచనా.


స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

భీమునిపట్నం, ఫిబ్రవరి 16 : రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దారుల జేఏసీ పిలుపుమేరకు పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏళ్ల తరబడి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపకపోవడం విచారకరమన్నారు. తక్షణమే పెండింగ్‌లో వున్న డీఏ బకాయిలు విడుదల చేయాలని, 30 శాతం ఐఆర్ ఇవ్వాలని, 11వ పీఆర్‌సీలో పెండింగ్‌లో వున్న బకాయిలు విడుదల చేయాలని, పింఛన్ అడిషినల్ క్వాంటమ్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ భీమిలి యూనిట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. లోవరాజు, సెక్రటరీ కె. సన్నిబాబు, కాళ్ల సాయిబాబు, కె. ముత్యాలరావు, ఆనందరావు, భీమారావు, కోటేశ్వరరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

నేటి నుంచే శంఖారావం

... 5వ పేజీ తరువాయి

అడుగుపెట్టనున్నారు. యువనేత పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో పార్టీ నేతలు నిమగ్నమై ఉన్నారు.

వేపగుంట సభకు భారీ ఏర్పాట్లు

- పర్యవేక్షించిన మాజీ మంత్రి బండారు, నేతలు

వేపగుంట : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం నిర్వహించే శంఖారావం సభకు వేపగుంట సమీపంలోని కృష్ణరాయపురం ఎగ్జిబిషన్ గ్రౌండ్ సిద్ధమైంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకు సభ జరగనుండడంతో హాజరయ్యే ప్రజలకు ఎండ వేడి తగలకుండా షామియానాలను ఏర్పాటుచేశారు. సభా ప్రాంగణానికి ముందు భాగం నుంచి కార్యకర్తలు ప్రవేశించేందుకు వీలుగా ఒక మార్గం, సభా వేదిక మీదకు వీఐపీలంతా చేరుకునేలా మరో మార్గాన్ని ఏర్పాటుచేశామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు వివరించారు. జిల్లాలో జరగనున్న మొదటి శంఖారావం సభ కానుండడంతో సుమారు పది వేల మందికి తగ్గకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు, బూత్ ఏజెంట్లు, ఐటీడీపీ, యూత్ నాయకులు, వార్డుల అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలు, జనసైనికులు, వీరమహిళలు హాజరుకానున్నారని, వీరందరికీ సభా ప్రాంగణంలో భోజన సదుపాయాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. భోజనానంతరం వారితో లోకేశ్ సమావేశమవుతారని, రానున్న ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ దిశా నిర్దేశం చేస్తారన్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. కాగా సభా ప్రాంగణాన్ని జోన్ 6 ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఏర్పాట్లపై మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఏసీపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీను, పార్టీ నేతలు బొబ్బర నరసింహనాయుడు, కరక దేముడు, మామిడి కిరణ్, గంట్ల దివాకర్, గాంధీ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో నాగబాబు నివాసం

... 5వ పేజీ తరువాయి

కేంద్రంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే నాగబాబుతోపాటు ఇతర సిబ్బంది ఉండడానికి పది ఇళ్లను అద్దెకు తీసుకున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటుకు అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఒక భవనాన్ని ఎంపిక చేశారు. ఈ భవన యజమాని చోడవరంలో ఒక విద్యా సంస్థను నిర్వహిస్తున్నారు. కొంతకాలం క్రితం ఆయన జనసేన పార్టీలో చేరారు.

గెడ్డ భూమి కబ్జా

... 5వ పేజీ తరువాయి

స్థానికులు పేర్కొంటున్నారు.

అది ప్రభుత్వ భూమి

- తహసీల్దార్ హేమంత్‌కుమార్

భూముల ఆక్రమణపై ఆనందపురం తహసీల్దార్ హేమంతకుమార్‌ను వివరణ కోరగా..సర్వే నంబరు 129లో ఉన్నది వాగు పోరంబోకు భూమి అని తెలిపారు. భూములను చదును చేస్తున్నారని తెలిసి అక్కడకు వెళ్లి పనులు నిలుపుదల చేయించి, హెచ్చరిక బోర్డులు పెట్టామన్నారు. హెచ్చరిక బోర్డులు పెట్టినా అక్కడ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పగా జేసీబీని పంపించి వాటిని కొట్టించి వేస్తామని చెప్పారు.

దక్కని ఆసరా

... 5వ పేజీ తరువాయి


అవసరమైన నిధులు లేకపోయినప్పటికీ సీఎం బటన్ నొక్కేస్తున్నారు. అటువంటి సందర్భాల్లో మరింత జాప్యం జరుగుతోంది. సీఎం బటన్ నొక్కిన తరువాత ఒకరి ఖాతాలో జమ అయి..మరొకరి ఖాతాలో జమ కాక పోవడంతో లబ్ధిదారుల్లో ఆందోళన పెరుగుతోంది. గ్రామ స్థాయిలో ఉండే సచివాలయ సిబ్బంది, సదరు శాఖల సహాయకులను లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

నిరాశ్రయులను రాత్రి బసలకు తరలించండి

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 16 : నగరంలో రోడ్లు, ఫుట్‌పాత్‌లు, పై ఓవర్లు, రోడ్ల సెంటర్ మీడియన్లలో నిద్రిస్తున్న నిరాశ్రయులను జీవీఎంసీ నైట్ షెల్టర్లకు తరలించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సాయికాంత్‌వర్మ ప్రాజెక్టు డైరెక్టర్ (యూసీడీ) కేవీ పాపునాయుడును ఆదేశించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో అదనపు కమిషనర్ విశ్వనాథన్‌తో కలిసి నైట్ షెల్టర్ల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో రాత్రి పూట నిరాశ్రయులు రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో నిద్రించకుండా వారిని నైట్ షెల్టర్లను తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని, అందుకు మూడు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు నిరాశ్రయులు రాత్రిపూట ఎక్కడబడితే అక్కడ నిద్రించడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి బసకి తీసుకువచ్చిన వారిని మరుసటి రోజు వారికి సంబంధించిన ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 16 : పట్టణంలోని కళింగ, ఆనందపురం 33 కేవీ, ఆనందపురం - భీమిలి లైన్లు, 11 కేవీ వేములవలస పారిశ్రామిక ఫీడర్ల నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగో వార్డులో జేవీ అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు ప్రాంతాలకు సరఫరా ఉండదని, విని యోగదారులు గమనించాలని కోరారు.







వామపక్షాల మానవహారం

తగరపువలస, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తగరపువలస కూడలిలో సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు శుక్రవారం మానవహారం చేపట్టాయి. ముందుగా తగరపువలస మెయిన్ రోడ్డులో ర్యాలీ చేసి, అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ విశాఖ స్టీలు ప్లాంటుతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించడానికి బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. కార్మికులకు ఇబ్బందికరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కానూరి రాంబాబు, ఎస్. అప్పలనాయుడు, దుర్గా లక్ష్మీపార్వతి, నరసింగరావు, ఇంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చాలి

ఎండాడ, ఫిబ్రవరి 16 : అన్ని రాజకీయ పార్టీలు తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని ఆ కుల సంఘం నాయకుడు పల్లంట్ల వెంకట రామారావు డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రలోని తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చాలంటూ ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు వెంకట రామారావు (పీవీఆర్) చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ఎండాడ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగా చూడ కుండా అన్ని రంగాల్లోనూ ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పాదయాత్ర ఎండాడ ప్రధాన గ్రామం, రాజీవ్‌నగర్, తాటిచెట్లపాలెం, సాగర్‌నగర్ మీదుగా జరిగింది.

మధురవాడలో ముఠా కార్మికుల ధర్నా

మధురవాడ, ఫిబ్రవరి 16 : ముఠా కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ఏపీ ముఠా జట్టు, హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. మన్మథరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీకి అనుబంధంగా ఉన్న ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మధురవాడలో ముఠా కార్మికులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మన్మథరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా ముఠా కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చట్టాలు రాలేదన్నారు. సరకుల లోడింగ్, అన్‌లోడింగ్‌లో కార్మికులు ప్రమాదాలకు గురైతే కనీసం వైద్య సహాయం కూడా అందడం లేదన్నారు. అనంతరం ముఠా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధురవాడ జోన్ సీపీఐ కార్యదర్శి సత్యనారాయణ, ముఠా మేస్త్రిలు ముద్దాడ బంగారయ్య, సూరి వెంకటరెడ్డి, పడగల కృష్ణ, పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభం

మధురవాడ, ఫిబ్రవరి 16 : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పనులకు జీవీఎంసీ రూ. 2.5 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. గత నెలలో వైసీపీ నాయకలు వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన తరువాత థర్డ్‌పార్టీ వెరిఫికేషన్‌కు వెళ్లడంతో ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. ఎట్టకేలకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో పనులను ప్రారంభించారు. రెండు నెలల్లో నిర్మాణం పూర్తిచేయనున్నట్టు కాంట్రాక్టర్ తెలిపారు.

మహిళల ఆర్థిక ప్రగతిలో ముద్ర యోజన

సాగర్‌నగర్, ఫిబ్రవరి 16 : మహిళల ఆర్థిక ప్రగతిలో ప్రధాన మంత్రి ముద్ర యోజన అత్యంత ప్రయోజనకారిగా నిలుస్తోందని బ్యాంకింగ్ రంగ మేనేజ్‌మెంట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) ప్రాజెక్టులో భాగంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో ముద్ర యోజన ద్వారా లబ్ధిపొందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా పారిశ్రామికవేత్తల విభాగం అధ్యక్షురాలు ఎ. లీలారాణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ మంజుశ్రీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వాసవానిపాలెంలో పోలీసు బందోబస్తు

ఎంవీపీ కాలనీ/ పెద వాల్తేరు, ఫిబ్రవరి 16 : వాసవానిపాలెంకు చెందిన మత్స్యకారులు రింగ్ వలలతో వేటకు వెళ్లేందుకు సిద్ధమైనట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి నుంచి పెదజాలరిపేట, వాసవానిపాలెం ప్రాంతంపై నిఘా ఉంచారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల నాయకులతో సమావేశమయ్యారు.

తీరిన తాగునీటి సమస్య

సింహాచలం, ఫిబ్రవరి 16 : సింహగిరిపై ఏళ్ల తరబడి ఆవాసం ఉంటున్న గిరిజనుల తాగునీటి సమస్య ఎట్టకేలకు తీరింది.కార్పొరేటర్ నరసింహం గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో పర్యటించగా మహిళలు తాగునీటి ఇబ్బందులు గురించి వివరించారు. దీనిపై స్పందించిన ఆయన గ్రామంలో రెండు ట్యాంకులు ఏర్పాటు చేసి ప్రతిరోజు రెండు గంటల పాటు కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు గండ్రెడ్డి వెంకటరమణ, గెడ్డపు సన్యాసి పాల్గొన్నారు.

బోరుబావి ప్రారంభం

మధురవాడ, ఫిబ్రవరి 16 : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని స్వతంత్రనగర్ కాలనీలో శుక్రవారం తాగునీటి బోరుబావిని వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ ప్రారంభించారు. కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో కార్పొరేటర్ ఈవిషయాన్ని కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు జీవీఎంసీ నిధులతో బోరుబావిని తీయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, నాగోతి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమాకు గ్రీన్ సిగ్నల్

మద్దిలపాలెం, ఫిబ్రవరి 16 : రాజధాని ఫైల్స్ సినిమాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో మద్దిలపాలెంలోని కిన్నెర థియేటర్‌లో శుక్రవారం మ్యాట్నీ షో నుంచి సినిమాను ప్రదర్శించారు. సినిమా నిలిపివేయాలని వైసీపీ నాయకులు హైకోర్టులో కేసు వేయడంతో గురువారం ప్రదర్శన ఆపేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు స్టే నిరాకరించడంతో సినిమాను ప్రదర్శించారు. ఈసందర్భంగా థియేటర్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడంతో గురువారం సినిమా ప్రదర్శన నిలిపామని, హైకోర్టు స్టే ఎత్తివేయడంతో మ్యాట్నీ నుంచి సినిమాను ప్రదర్శిస్తున్నామన్నారు.కాగా సినిమా ప్రదర్శనపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

రేపటి నుంచి భారతీయ సంస్కృతిపై చర్చా వేదిక

సిరిపురం, ఫిబ్రవరి 16 : ఎంవీపీ కాలనీలోని ఐఏఎంలో శివానంద సుపథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతిపై ఈనెల 18, 19 తేదీల్లో అంతర్జాతీయ చర్చా వేదిక నిర్వహించనున్నట్టు ఛైర్మన్ ఆఫ్ సింపోజియం, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆర్. రాఘవేంద్రన్, డైరెక్టర్ ప్రొఫెసర్ వై. సుదర్శన్‌రావు తెలిపారు. శుక్రవారం వారు హోటల్ మేఘలయాలో చర్చా వేదిక పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత సాంస్కృతిక చరిత్ర పునర్నిర్మాణం, సంశయాలు, దృక్పథాలు అన్న అంశంపై రెండు రోజుల పాటు ఈ చర్చ ఉంటుందన్నారు.


నవశకం
శంఖారావం
కదలిరండి.. తెలుగుదేశం కార్యకర్తలారా
17 ఫిబ్రవరి, 2024
చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్ సా. 5 గంటలకు
తలశిల విజయ్ మోహన్ & విజయలక్ష్మి
ఫౌండర్స్
VIJJIS FOUNDATION
VIJJIS FOUNDATION
KOMMADI

ఆలిండియా అథ్లెటిక్స్‌లో ఎల్లాజీకి పతకాలు



ఎల్లాజీని అభినందిస్తున్న పోర్టు అథారిటీ కార్యదర్శి వేణుగోపాల్

విశాఖపట్నం (స్పోర్ట్స్), ఫిబ్రవరి 16: అఖిల భారత మేజర్ పోర్ట్సు అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ మీట్‌లో విశాఖ పోర్టు అథారిటీ అథ్లెట్ ఆర్.ఎల్లాజీ మూడు పతకాలు సాధించారు. పారాదీప్‌లో జరిగిన ఈ మీట్‌లో ఆయన అద్భుతంగా రాణించి డిస్కస్ త్రో, షాట్‌పుట్ ఈవెంట్లలో స్వర్ణ పతకాలు, లాంగ్ జంప్‌లో రజతం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పోర్టు అథారిటీ కార్యదర్శి వేణుగోపాల్ ఎల్లాజీని అభినందించారు.

రామ్‌చరణ్ సినిమాకు ఆడిషన్స్



ఆడిషన్ ఇచ్చేందుకు వచ్చిన నటీనటులు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16: మెగా కుటుంబ సభ్యుడు రామ్‌చరణ్ నటించనున్న 16వ సినిమా షూటింగ్ కోసం శుక్రవారం రైల్వేన్యూకాలనీలోని శ్రీకన్య సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న ఓ హోటల్‌లో ఆడిషన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి నటీనటులు హాజరయ్యారు.

రాష్ట్రస్థాయికి నమూనాలు ఎంపిక



అభినందిస్తున్న డీఈవో చంద్రకళ

సీతమ్మధార, ఫిబ్రవరి 16: ఇన్‌స్పైర్ మనక్ జిల్లాస్థాయి పోటీలు శుక్రవారం గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో జరిగాయి. ఈ పోటీల్లో 60 ప్రాజెక్టులతో విద్యార్థులు పాల్గొన్నారు. అందులో రాష్ట్రస్థాయికి ఐదు ప్రాజెక్టులు మాత్రమే ఎంపికయ్యాయి. వీటిలో ఎస్ఎంహెచ్ స్కూల్ విద్యార్థులకు స్థానం లభించింది. రోలింగ్ స్పీడ్ బ్రేకర్ల ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు డీఈవో ఎల్.చంద్రకళ, డీప్యూటీ డీఈవో గౌరీశంకర్, హెచ్ఎం రాంప్రసాద్ బాల మేధావి పి.గణేష్‌ను, సహకరించిన గైడ్ టీచర్లను అభినందించారు.

అలరించిన సంగీత కచేరి



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16: గ్రేటర్ 26వ వార్డు లలితానగర్‌లోని లలితాపీఠంలో లలిత చంద్రశేఖర శివ్వ బృందంతో ముత్తుస్వామి దీక్షితుల కమలాంబ నవావరణ కృతులు ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. అలాగే, అమ్మవారి గేయాలను గానం చేశారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



అల్లిపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదిత్యుడు



పూజల్లో పాల్గొన్న మహిళలు



సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

అల్లిపురం, ఫిబ్రవరి 16: అల్లిపురం వెంకటేశ్వర మెట్ట వద్దనున్న శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలోని ఉపాలయంలో ఉషాఛాయాదేవి సమేత శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు పి.శేషాచార్యులు, రఘునాథాచార్యులు స్వామి వారిని సర్వాంగ సుందరంగా పూలమాలలతో అలంకరించి శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు యల్లపు హరికృష్ణయ్యపు హేమంత్, ఆధ్యాత్మికవేత్త ఎం.వి రాజశేఖర్ నేతృత్వంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

మురళీనగర్: గ్రేటరు 51వవార్డు మాధవధార గాంధీనగర్‌లో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఇక్కడి హరిహర క్షేత్రంలోని శ్రీ సూర్యనారాయణ మందిరంలో ఉదయం నుంచి పండితులు రామకృష్ణ, మేఘనాథ్ స్వామివారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అనంతరం గ్రామ వాసులంతా కలిసి ఒకే పాత్రలో స్వామికి ప్రసాదం తయారుచేసి నివేదించారు.

విద్యార్థుల సూర్య నమస్కారాలు

సీతమ్మధార: స్థానిక ఎస్ఎంహెచ్ పాఠశాలలో యోగా టీచర్ వాణి విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. రథసప్తమి ప్రత్యేకతను వివరించారు. హెచ్ఎం రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'భారతీయ సంస్కృతిలోనే నాస్తికవాదం'



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రచయితలు, వక్తలు

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 16: భారతీయ సంస్కృతిలోనే నాస్తికవాదం ఉందని, దీన్ని తొక్కిపెట్టి ఆస్తిక వాదాన్ని విస్తరింపజేశారని వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో భారతీయ నాస్తికవాదం, భగవద్గీత ఒక అవలోకనం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని మార్క్సిస్ట్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. భారతీయ నాస్తికవాదం పుస్తకాన్ని ఆచార్య అంజయ్య పరిచయం చేయగా ఆచార్య కేఎస్ చలం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేఎస్ చలం మాట్లాడుతూ ఇది అధ్యయనం చేయాల్సిన పుస్తకమని అభిప్రాయపడ్డారు. భగవద్గీత ఒక అవలోకనం పుస్తకాన్ని ప్రముఖ రచయిత వృద్ధుల కల్యాణరామారావు ఆవిష్కరించగా మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ పరిచయం చేశారు. పుస్తక రచయిత ఆచార్య జి.రామకృష్ణ, అనువాద రచయితలు విరిన మూర్తి, రెంటాల శ్రీవెంకటేశ్వరరావు తమస్పందన తెలియజేశారు. మాజీ ఎమ్మెల్సీ శర్మ మాట్లాడుతూ మత వ్యవస్థను విస్తరింపజేసేందుకు భగవద్గీత ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానం ఆంజనేయులు, చలసాని రామవేంద్రరావు, ఆచార్య బాబయ్య, ఉప్పలరాజు, విశాఖ వర్మ, రచయితలు, కవులు పాల్గొన్నారు.

తెలగలను బీసీ జాబితాలో చేర్చాలి

▸ ఉత్తరాంధ్ర సంఘ కన్వీనర్ వెంకట రామారావు



పాదయాత్ర చేస్తున్న వెంకట రామారావు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16: ఉత్తరాంధ్ర పరిధిలోని తెలగ కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలని తెలగ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ పులగంటి వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు పాదయాత్ర చేస్తూ శుక్రవారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ కల్పించే చట్ట సభల్లో తన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా రాజకీయ పార్టీల అధినేతలను కోరారు. కార్యక్రమంలో నాయకులు పలిశెట్టి అప్పన్న, పోతలన కన్నప్రదు, జక్కంషెడ్డి సత్తిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేన నేతల సంఘీభావం

మర్రిపాలెం: తెలగ సంఘ నేత పులగంటి వెంకటరామారావు చేపట్టిన పాదయాత్రకు జనసేన ఉత్తర నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్ తదితరులు ఎన్ఏడీ జంక్షన్‌వద్ద ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర విజయవంతం కావాలని, తెలగలను బీసీలో చేర్చాలనే డిమాండ్ నెరవేరాలని ఆకాంక్షించారు. వెంకటరామారావును ఘనంగా సత్కరించారు. జనసేన నాయకులు నీరుకొండ దివాకర్, తమ్మిరెడ్డి త్రినాథ్, ముమ్మిన నాగమణి, సిద్ధాంతి అప్పారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు యూనిఫారాలు పంపిణీ

జ్ఞానాపురం, ఫిబ్రవరి 16: దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు కందుల నాగరాజు ఆధ్వర్యంలో జ్ఞానాపురం రైల్వే స్టేషన్ బీమేశ్వర ఆటో స్టేండ్ వద్ద శుక్రవారం ఆటోడ్రైవర్లకు యూనిఫారాలు పంపిణీ చేశారు. పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాబోయే జనసేన-టీడీపీ ప్రభుత్వానికి ఆటో డ్రైవర్లు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంకు వెంకటేశ్వరరావు, అందాని శేఖర్, ఆకోస్ట‌డ్ నాయకులు శ్రీనివాస్, గిరికుమార్, లలిత, హేమ, సునీత, కుమారి, బ్రహ్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లా... వైసీపీ కార్యకర్తలా?

▸ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్



మాట్లాడుతున్న మహ్మద్ నజీర్

మహరాణిపేట, ఫిబ్రవరి 16: వలంటీర్లు స్వచ్ఛంద సేవకులా.. వైసీపీ కార్యకర్తలా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్లు నా కార్యకర్తలు.. సైనికులు అని ముఖ్యమంత్రి జగన్ అంటుండంతో అనుమానం వస్తోందన్నారు. రాష్ట్రంలో సుమారు 2.55 వేల మంది వలంటీర్లకు 55 నెలలుగా రూ. 7,666 కోట్లు వేతనాలుగా అందించారన్నారు. పోస్ట్ ఆఫీస్ల కోసం సుమారు రూ. 200 కోట్లు చెల్లించారని పేర్కొన్నారు. అలాగే, మరో రూ. 1300 కోట్లతో ఇతర అవసరాలకు ఇలా జగన్ గద్దె దిగేలోపు సుమారు 10 వేల కోట్లకుపైగా వలంటీర్ వ్యవస్థకు ప్రభుత్వ సొమ్ము చెల్లించనున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకున్నా, వైసీపీ సేవ చేస్తున్న వలంటీర్లకు మాత్రం వేల కోట్లు వెచ్చించడం ఏమిటని సమాధానమని ఆయన ప్రశ్నించారు. కేవలం రూ. 5 వేల వేతనంతో వలంటీర్లను మరోసారి బానిసలుగా చూస్తున్నారన్నారు. వలంటీర్లను ఎన్నికల ఎన్నికల విధులకు దూరంగా ఉంచేలా ఎన్నికల సంఘం చూడాలని డిమాండ్ చేశారు. నాయకులు అబ్దుల్ బిన రహమాన్, మహ్మద్‌గౌస్ చిన్నా పాల్గొన్నారు.

నాకౌట్ దశకు చేరిన యూసీసీ టీ20 క్రికెట్ టోర్నీ



కల్యాణ్ కుమార్‌కు అవార్డునందిస్తున్న శ్రీనివాసురెడ్డి

విశాఖపట్నం (స్పోర్ట్స్), ఫిబ్రవరి 16: యూసీసీ టీ-20 క్రికెట్ టోర్నీ నాకౌట్ దశకు చేరింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో రైల్వేస్, సోలో సీసీ, గెలాక్సీ సీసీ, సిమండ్స్ బ్లూస్ జట్లు గెలుపొందాయి. రైల్వే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రైల్వేస్ 19 పరుగుల తేడాతో వైజాగ్ వెటరన్స్‌పై విజయం సాధించింది. కళ్యాణ్‌కుమార్‌కు డెంటల్ హాస్పిటల్ జీఎం శ్రీనివాస్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు నిచ్చారు. ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గెలాక్సీ సీసీ 148 పరుగుల భారీ తేడాతో ఆదిత్య యూసీసీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గెలాక్సీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 239 పరుగుల భారీ స్కోరు చేయగా, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన యూసీసీ 16.3 ఓవర్లలో 91 పరుగులకు ఓటమి చెందింది. మరో మ్యాచ్‌లో సిమండ్స్ బ్లూస్ నాలుగు వికెట్ల తేడాతో వైజాగ్ బ్లూస్‌పై గెలుపొందింది.

కన్యాకుమారి- డిబ్రుగర్ మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వయా విశాఖ మీదుగా కన్యాకుమారి, డిబ్రుగర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 06103 నంబరు గల రైలు ఈనెల 16, మార్చి 1, 15, 29న (ప్రతి శుక్రవారం) సాయంత్రం 5.25 గంటలకు కన్యాకుమారిలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.45 గంటలకు విశాఖ, సోమవారం రాత్రి 8.50 గంటలకు డిబ్రుగర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06104 నంబరు గల రైలు ఈనెల 21, మార్చి 6, 20, ఏప్రిల్ 3న (ప్రతి బుధవారం) రాత్రి 7.55 గంటలకు డిబ్రుగర్‌లో బయలుదేరి మూడోరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖ, శనివారం రాత్రి 9.55 గంటలకు కన్యాకుమారి చేరుతుంది. అలాగే 06105 నంబరు గల రైలు ఈనెల 23, మార్చి 8, 22, ఏప్రిల్ 5న (ప్రతి శుక్రవారం) సాయంత్రం 5.25 గంటలకు కన్యాకుమారిలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.45 గంటలకు విశాఖ, సోమవారం రాత్రి 8.50 గంటలకు డిబ్రుగర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06106 నంబరు గల రైలు ఈనెల 28, మార్చి 13, 27, ఏప్రిల్ 10న (ప్రతి బుధవారం) రాత్రి 7.55కు డిబ్రుగర్‌లో బయలుదేరి మూడోరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖ, శనివారం రాత్రి 9.55 గంటలకు కన్యాకుమారి చేరుతుంది.

టాటా, యర్నాకులం ప్రత్యేక రైలు పొడిగింపు

వయా దువ్వాడ మీదుగా టాటా, ఎర్నాకులం మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్ల సర్వీసులను మరో రెండు ట్రిప్పుల పొడిగించారు. 08189 నంబరు గల టాటా-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ఈనెల 19, 26వ తేదీల్లో..తిరుగు ప్రయాణంలో 08190 నంబరు గల ఎర్నాకులం-టాటా ఎక్స్‌ప్రెస్ ఈనెల ఈనెల 22, 29వ తేదీల్లో అందుబాటులో ఉంటుందని సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి పేర్కొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు.. రూ. 2.64 లక్షల స్వాధీనం

మహరాణిపేట, ఫిబ్రవరి 16: టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం జగదాంబ సెంటర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌పై దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 2.64 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో ఓ పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఉన్నట్టు సమాచారం. మహరాణిపేట పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగుల ఆందోళన

▸ నేడు ధర్నాకు పిలుపు



ఎన్‌జీవో భవనం ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

మహరాణిపేట: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఏపీజేఏసీ భవన్ వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే, శనివారం నిర్వహించనున్న ధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కె ఈశ్వరరావు, కన్వీనర్ ఆర్ గౌరీ శంకర్, నారాయణరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ రంగంలో ప్రైవేటు సంస్థలకు అవకాశాలు



సీఐఐ సదస్సులో పాల్గొన్న ఈఎన్‌సీ చీఫ్ రాజేశ్ పెంధార్కర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆత్మ నిర్భర్ భారత్ కింద దేశీయ తయారీకి ప్రోత్సాహం ఇవ్వడంతో రక్షణ రంగంలో ప్రైవేటు సంస్థలకు అనేక అవకాశాలు ఉన్నాయని తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్‌అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ అన్నారు. స్థానిక హోటల్‌లో శుక్రవారం సీఐఐ నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరయ్యారు. 2035 నాటికి నేవీ 170 నౌకలు, సబ్‌మెరైన్లు సమకూర్చుకోవాలని నిర్ణయించిందని, ప్రైవేటు సహకారం లేకపోతే వాటిని దేశీయంగా తయారుచేయడం వీలుకాదన్నారు. ప్రస్తుతం వివిధ షిప్‌యార్డుల్లో 65 నౌకలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో సదరన్ రీజియన్ కౌన్సిల్ ఛైర్మన్ కమలబాలి, ఎం.లక్ష్మీప్రసాద్, శంకర్ వానవరాయర్, థామస్, రమేశ్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మిలాన్ నేపథ్యంలో ముస్తాబవుతున్న రోడ్లు



దాక్‌యార్డు సమీపంలో మెరిసిపోతున్న రోడ్డు

మల్కాపురం, ఫిబ్రవరి 16: విశాఖ వేదికగా తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న మిలాన్ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంత రహదారులు ముస్తాబవుతున్నాయి. మిలాన్‌కు తిలకించడానికి వచ్చే దేశ, విదేశాల ప్రతినిధులు రాకపోకలు సాగించే మార్గాలన్నింటిని సుందరంగామారుస్తున్నారు. ఇప్పటి వరకు గోతులతో ఉన్న రోడ్లు ప్రస్తుతం మెరిసిపోతున్నాయి. ముఖ్యంగా కాన్వెంట్ వంతెన, దాక్‌యార్డు, సింధియా రహదారులు, ఫుట్‌పాత్‌లను అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఫుట్‌పాత్‌లకు రంగులు వేస్తున్నారు. రాత్రివేళల్లో రహదారి పనులు చేపడుతున్నారు. దీంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సీతమ్మధార, ఫిబ్రవరి 16: నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9-30 నుంచి సాయంత్రం 4-30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సీతమ్మధార, అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏరియా, నలిత హాస్పిటల్ ఏరియా, బాలయేసు చర్చి ఏరియా, డాక్టర్స్ కాలనీ, ఏపీఎస్ఈబీ కాలనీ, అంబేద్కర్ నగర్, ఏఎస్ ఎన్‌క్లేవ్, వైజాగ్ హైట్స్ ప్రాంతాల్లో వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేటి నుంచే శంఖారావం

... 5వ పేజీ తరువాయి

ఆడుగుపెట్టనున్నారు. యువనేత పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో పార్టీ నేతలు నిమగ్నమై ఉన్నారు.

వేపగుంట సభకు భారీ ఏర్పాట్లు

▸ పర్యవేక్షించిన మాజీ మంత్రి బండారు, నేతలు

వేపగుంట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం నిర్వహించే శంఖారావం సభకు వేపగుంటలోని కృష్ణరాయపురం ఎగ్జిబిషన్ గ్రౌండ్ సిద్ధమైంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకు సభ జరుగుతుందంటూ హాజరయ్యే ప్రజలకు ఎండ వేడి తగలకుండా పామియానాలను ఏర్పాటుచేశారు. సభా ప్రాంగణానికి ముందు భాగం నుంచి కార్యకర్తలు ప్రవేశించేందుకు వీలుగా ఒక మార్గం, సభా వేదిక మీదకు వీఐపీలంతా చేరుకునేలా మరో మార్గాన్ని ఏర్పాటుచేశామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు వివరించారు. జిల్లాలో జరగనున్న మొదటి శంఖారావం సభ కానుండడంతో సుమారు పది వేల మంది తగ్గకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు, బూత్ ఏజెంట్లు, వ టీడీపీ, యూత్ నాయకులు, వార్డుల అధ్యక్షులు, బూత్ ఇన్‌ఛార్జిలు, జనసైనికులు, వీరమహిళలు హాజరుకానున్నారని, వీరందరికీ సభా ప్రాంగణంలో భోజన సదుపాయాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. భోజనానంతరం వారితో లోకేశ్ సమావేశమవుతారని, రానున్న ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ దిశా నిర్దేశం చేస్తారన్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. కాగా సభా ప్రాంగణాన్ని జోన్ 8 ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఏర్పాట్లను మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఏసీపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీను, పార్టీ నేతలు బొట్ట నరసింహనాయుడు, కరక దేముడు, మామిడి కిరణ్, గంట్ల దివాకర్, గాంధీ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ శంఖారావంను విజయవంతం చేయండి

▸ టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్



మాట్లాడుతున్న పాశర్ల ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బాబు శనివారం నుంచి విశాఖ జిల్లాలో చేపట్టనున్న శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయాలని విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శంఖారావం కార్యక్రమం ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పూర్తిచేశారని, శనివారం ఎస్‌కోట నుంచి పెందుర్తి, భీమిలిలో జరిగే లోకేశ్ సభల్లో పాల్గొంటారన్నారు. ఆదివారం నగరంలో విశాఖతూర్పు, దక్షిణ, పశ్చిమనియోజకవర్గాలు, సోమవారం విశాఖ ఉత్తర, గాజువాకల్లో లోకేశ్ సభలు ఉంటాయన్నారు. శనివారం నుంచి మూడురోజుల పాటు జరగనున్నశంఖారావం సభలకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులుపరదేశీ శంకరరావు, పైడిరాజు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో నాగబాబు నివాసం

... 5వ పేజీ తరువాయి

కేంద్రంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే నాగబాబుతోపాటు ఇతర సిబ్బంది ఉండడానికి పది ఇళ్లను అద్దెకు తీసుకున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటుకు అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఒక భవనాన్ని ఎంపిక చేశారు. ఈ భవన యజమాని బోడపాటిలో ఒక విద్యా సంస్థను నిర్వహిస్తున్నారు. కొంతకాలం క్రితం ఆయన జనసేన పార్టీలో చేరారు.

గెడ్డ భూమి కబ్జా

... 5వ పేజీ తరువాయి

స్థానికులు పేర్కొంటున్నారు.

అది ప్రభుత్వ భూమి

- తహసీల్దార్ హేమంత్‌కుమార్

భూముల ఆక్రమణపై ఆనందపురం తహసీల్దార్ హేమంతకుమార్‌ను వివరణ కోరగా..సర్వే నంబరు 128లో ఉన్నది వాగు పోరంబోకు భూమి అని తెలిపారు. భూములను చదును చేస్తున్నారని తెలిసి అక్కడకు వెళ్లి పనులు నిలుపుదల చేయించి, హెచ్చరిక బోర్డులు పెట్టామన్నారు. హెచ్చరిక బోర్డులు పెట్టినా అక్కడ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పగా జేసీబీని పంపించి వాటిని కొట్టించి వేస్తామని చెప్పారు.

దక్కని ఆసరా

... 5వ పేజీ తరువాయి

అవసరమైన నిధులు లేకపోయినప్పటికీ సీఎం బటన్ నొక్కేస్తున్నారు. ఆటుపంటి సందర్భాల్లో మరింత జాప్యం జరుగుతోంది. మొదటి విడత నగదు తమ ఖాతాల్లో జమ అయి...మరికొన్ని ఖాతాలో జమ కాక పోవడంతో లబ్ధిదారుల్లో ఆందోళన పెరుగుతోంది. గ్రామ స్థాయిలో ఉండే సచివాలయ సిబ్బంది, సదరు శాఖల సహాయకులు లబ్ధిదారుల ప్రశ్నిస్తున్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మాధవధార, ఫిబ్రవరి 16: గ్రేటర్ 51వవార్డులో శుక్రవారం అభివృద్ధి నిర్మాణాలకు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి కె.కె.రాజు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. అంబేద్కర్ కాలనీలో కళావేదిక, విద్యానగర్, రాజీవ్‌నగర్‌లలో సీసీ రోడ్లు, ఉడాకాలనీ, గాంధీనగర్‌లో సీసీ కాలువలు తదితర రూ. 2. 34 కోట్లతో పనులు చేపట్టనున్నారు. వైసీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ.రమణికుమారి, కార్పొరేటరు రెయ్యివెంకటరమణ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

గుడి ముఖద్వారానికి...

కంచరపాలెం: గ్రామాభివృద్ధిలో ప్రజలు సహకార అవసరమని జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు అన్నారు. శ్రీనివాసనగర్‌లోని కాళీమాత ఆలయం ప్రధాన ముఖద్వారం నిర్మాణానికి కెంత మొత్తం స్థానిక దాతల సహకారంతో గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ ద్వారం నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన గుర్రె ఈశ్వరరావు, దాసరి దుర్గ, రాజును అభినందించారు.

యువత కోసమే నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవ్

▸ నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి విశాఖ జిల్లా అధికారి మహేశ్వరరావు



మాట్లాడుతున్న జిల్లా అధికారి మహేశ్వరరావు

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 16: దేశ పార్లమెంట్‌ను యువతకు పరిచయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారి జి.మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఉత్సవం సందర్భంగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించి వక్తృత్వ పోటీలు శుక్రవారం నిర్వహించినట్టు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అభ్యర్థులకు శనివారం ఎంపిక జరుగుతుందన్నారు. 18 నుంచి 25 ఏళ్లలోపు యువతీ, యువకులు నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. మేకింగ్ ఇండియా గ్లోబల్ లీడర్, ఆత్మనిర్భర్ భారత్ టు వికసిత భారత్, ఎంపొరింగ్ ది ఫ్యూచర్ అంశాల్లో ఒకదానిని ఎంపిక చేసుకుని సమయం నిమిషాలపాటు ఆయన ప్రసంగించాలని వివరించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం కావాలన్నారు. విజేతల్లో కనీసం ఇద్దరికి పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం లభిస్తుందన్నారు. మొదటి విజేతకు రెండు లక్షల బహుమతి, ద్వితీయ స్థానానికి రూ.1.50లక్షలు, తృతీయ బహుమతిగా రూ.లక్ష అందజేస్తారన్నారు. జిల్లాస్థాయి న్యాయనిర్ణేతలుగా డా.జి.అరుణ, కె.అనిత, డా.శీతల్, డా.కె. రాజశేఖర్, ఎన్.నాగేశ్వరరావు వ్యవహరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 16 : పట్టణంలోని కళింగ, ఆనందపురం 33 కేవీ, ఆనందపురం - భీమిలి లైన్లు, 11 కేవీ వేములవలస పారిశ్రామిక ఫీడర్ల నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగో వార్డులో జేవీ అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

మహిళల ఆర్థిక ప్రగతిలో ముద్ర యోజన

సాగర్‌నగర్, ఫిబ్రవరి 16 : మహిళల ఆర్థిక ప్రగతిలో ప్రధాన మంత్రి ముద్ర యోజన అత్యంత ప్రయోజనకారిగా నిలుస్తోందని బ్యాంకింగ్ రంగ మేనేజ్‌మెంట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ (ఐసీ ఎస్ఎస్ఆర్) ప్రాజెక్టులో భాగంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో ముద్ర యోజన ద్వారా లబ్ధి పొందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా పారిశ్రామికవేత్తల విభాగం అధ్యక్షురాలు ఎ. లీలారాణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ మంజుశ్రీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో రాంబాబు ప్రతిభ

పద్మనాభం, ఫిబ్రవరి 16 : మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టరు రాంబాబు ఇటీవల పూనేలో జరిగిన 44వ జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 400 మీటర్ల పరుగుపందెంలో సిల్వర్ మెడల్ గెలుపొందారు.ఆయన విశాఖపట్నం ఆర్టీసీ డిపోలో కండక్టరుగా పని చేస్తూ క్రీడలపై మక్కువతో ఈ పోటీల్లో పాల్గొన్నారు. సిల్వర్ మెడల్ పొందిన ఆయన్ను గ్రామస్థులు, సహోద్యోగులు అభినందించారు.

తీరంలో టేకు చేప కళేబరం



సాగర్‌నగర్, ఫిబ్రవరి 16 : సాగర్‌నగర్ తీరంలో శుక్రవారం టేకు చేప కళేబరం లభ్యమైంది. సముద్ర జలాల్లో భారీ పరిమాణంలో టేకు చేపలు సంచరిస్తుంటాయి. మత్స్యకారులు వేట సాగించినప్పుడు ఎక్కువగా వలలకు చిక్కుతుంటాయి. తీరానికి కొట్టుకువచ్చిన టేకు చేపను బీచ్‌కు వచ్చిన సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.

22వ వార్డులో ఎంవీవీ పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న ఎంపీ సత్యనారాయణ

మద్దిలపాలెం, ఫిబ్రవరి 16 : జీవీఎంసీ 22 వార్డులో వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ట్రూ లవర్ :** శ్రీకన్య, వెంకటేశ్వర, గోకుల్, , శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-2 (గాజువాక)
- **ఈగల్ :** జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్ (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)
- **లాల్ సలామ్ :** మెలోడి, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **యాత్ర-2 :** సంగం, కిన్నెర, మౌర్య (గోపాలపట్నం), శ్రీన్య (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **అంబాజీపేట మ్యారేజి బ్యాండు :** శారద, లక్ష్మీకాంత్ (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **హనుమాన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)
- **గుంటూరు కారం :** రమాదేవి, లీలామహల్, లక్ష్మీకాంత్ (గాజువాక)
- నా సామిరంగ : శ్రీకాంతి

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 20,టమాటా 18, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 50, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 44, బీరకాయలు 44, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 18, క్యాబేజ్ 20, క్యారేట్ 24, దొండకాయలు 40, బంగాళా దుంపలు 15, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 106, బరబటి 28, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 110, గోరుచిక్కుడు 40, దోస కాయలు 28, వెల్లుల్లి (పెద్దవి) 310, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 46, ఆగాకర 52, పొటల్స్ 62, కీరదోస 32, కాప్సికమ్ 55, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 52, చిలగడదుంపలు 30 , కంద 54, దేముడు చిక్కుడు 40, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 60, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	555
విజయనగరం	559
శ్రీకాకుళం	559

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	115
ఫారం ధర	--	135
విత్ స్కిన్	--	240
స్కిన్‌లెస్	--	250

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ Iలో..



ఏపీ టూరిజం హోటల్ సమీపంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి



చిట్టివలస బంతాట మైదానంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాజబాబు, నాయకులు

శంఖారావం సభకు ఏర్పాట్లు పూర్తి

- నేడు చిట్టివలసలో నారా లోకేశ్ సభ
- తరలిరానున్న పార్టీ శ్రేణులు
- రేపు ఎంవీపీ కాలనీలో...

తగరపువలస, ఫిబ్రవరి 16 : చిట్టివలసలోని బంతాట మైదానంలో శనివారం జరిగే శంఖారావం సభకు నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరు కానుండడంతో ఏర్పాట్లు భారీగా చేపట్టారు. శుక్రవారం రాత్రి సభా ఏర్పాట్లను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నాయకులు గంటా నూకరాజు, 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, భీమిలి మండల అధ్యక్షుడు రాజు, సీనియరు నాయకులు గాడు అప్పలనాయుడు, పిట్ట సురేష్, తమ్మిన సూరిబాబు,4వ వార్డు అధ్యక్షుడు పాసి నరసింగరావు, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు విలేకరులతో మాట్లాడుతూ పెందుర్తిలో సభ జరిగిన తరువాత లోకేశ్ ఇక్కడికి వస్తారన్నారు. ముందుగా కె.నగరపాలెం జంక్షన్ నుంచి వార్డు అధ్యక్షుడు పాసి నర్సింగరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, జనసేన కార్యకర్తలు సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వానపల్లి సత్య, గరే సదానంద పాల్గొన్నారు.

కొమ్మాది : చిట్టివలసలో జరిగే శంఖారావం సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె వార్డులోని తన కార్యాలయం ఆవరణలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దె దించాలన్న సంకల్పంతో లోకేశ్ శంఖారావం సభ నిర్వహిస్తున్నారని, దీనికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నమ్మి శ్రీను, బోయి రమాదేవి, ఈగలరవికుమార్ పాల్గొన్నారు.

పద్మనాభం (రూరల్) : చిట్టివలసలో జరిగే శంఖారావం సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల మహిళ అధ్యక్షురాలు బొదల పావని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె అనంతవరం, పెంట, కొవ్వాడ, గంధవరం గ్రామాల్లో పర్యటించారు. ఆమెతో పాటు పార్టీ నాయకులు బొదల గౌరీ శంకర్, తాతాజీ, బాలాజీ, రమణ, అప్పారావు ఉన్నారు. కాగా మాజీ ఎంపీపీ కాళ్ల పద్మ, నగేష్‌కుమార్ దంపతులు టీడీపీలో చేరనున్నారు. చిట్టివలసలో జరిగే శంఖారావం సభలో వారు పార్టీలో చేరనున్నట్టు తెలిసింది. వారితో పాటు 22 పంచాయతీల నుంచి వందల మంది వైసీపీ కార్యకర్తలు కూడా టీడీపీలో చేరనున్నట్టు సమాచారం.

ఎంవీపీ కాలనీలో స్థల పరిశీలన

ఎంవీపీ కాలనీ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తూర్పు నియోజకవర్గంలో చేపట్టనున్న శంఖారావం సభకు తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. నియోజకవర్గం పరిధిలో ఆదివారం ఉదయం శంఖారావం సభ నిర్వహించనున్నారు. ఈమేరకు శనివారం రాత్రి లోకేశ్ బస చేయనున్న ప్రాంతాన్ని ఎమ్మెల్యే, స్థానిక నాయకులు పరిశీలించారు. అప్పుఘర్ వద్ద నుంచి లోకేశ్‌కు స్వాగతం పలకాలని నిర్ణయించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డుల నుంచి కార్యకర్తలు, నాయకులు సుమారు ఐదు వేల మంది వరకు హాజరుకావచ్చని భావిస్తున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చోడె పట్టాభిరాం, కాళ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



యోగా విలేజ్‌లో సూర్య నమస్కారాలు



నృసింహవనంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

బీచ్‌రోడ్డు/విశాలాక్షినగర్, ఫిబ్రవరి 16 : ఆర్కే బీచ్‌లో రథసప్తమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున పలువురు తీరానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి సూర్య భగవానుడికి పూజలు చేశారు. మహిళలు ఇసుక తెన్నెలపై పూజలు చేసి సూర్యుడ్ని తమకు ఆరోగ్యవంతులుగా వుండేలా ఆశీస్సు ఇవ్వమని కోరారు. అలాగే యోగా విలేజ్‌లో,కురుసుర ఎదురుగా ఆయుష్ మాన్ దివ్యయోగ ట్రస్టు ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులతో కలిసి సూర్య నమస్కారాలు చేశారు. జోడుగుళ్లపాలెం తీరంలో ఉన్న నాగక్షేత్రంలోనూ రథ సప్తమి పురస్కరించుకుని సౌర పీఠాధిపతి యోగి ప్రభాకర్‌జీ ఆధ్వర్యంలో భక్తులు సూర్య నమస్కారాలు చేశారు.

వాడవాడలా పూజలు

వెంకోజీపాలెం : ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కొత్త వెంకోజీపాలెంలోని గౌరీ జ్ఞానలింగేశ్వరాలయం ప్రధానార్చకుడు ఆరవెల్లి సూర్యప్రకాష్‌శర్మ అభిలాషించారు. రథ సప్తమి పురస్కరించుకుని సూర్యదేవునికి ప్రత్యేక అభిషేకాలు, నమస్కారాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్య శాస్త్రి, బాల భాస్కర శర్మ, తదితరులు పాల్గొన్నారు. అలాగే హెచ్‌బీ కాలనీ శివాలయంలో వేంచేసి ఉన్న సూర్యనారాయణ స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు జరిపారు. అనంతరం స్వామికి కల్యాణం జరిపారు. జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి, ఓం ఉచిత యోగా సంస్థల వ్యవస్థాపకుడు, యోగా మాస్టర్ చిలక వెంకట రమేష్ రథసప్తమి సందర్భంగా సీతమ్మధార లాసన్స్ ఆక్సిజన్ టవర్స్‌లో 108 రౌండ్ల (1296 ఆసనాలు) సూర్య నమస్కారాలు, యోగా నిర్వహించారు.

ఆదిత్యుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన నృసింహవనంలో కొలువుదీరిన ఆదిత్యుడ్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుండే నగరం నలుమూలలుతో పాటు జిల్లా శివారు ప్రాంతాల నుంచి అనేక మంది తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ ప్రాంగణమే కాకుండా సమీప రోడ్డు కూడా రద్దీగా మారింది. అర్చకులు తొలుత సూర్యుని విగ్రహాన్ని శుభ్రపరిచి లోక కల్యాణార్థం అనే సంకల్పంతో నూతన వస్త్రధారణ చేసి, షోడశోపచారాలు సమర్పించారు. సౌరం, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పఠించి అర్చనలు చేశారు.

నిరాశ్రయులను రాత్రి బసలకు తరలించండి

- జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ



మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 16 : నగరంలో రోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఫ్లై ఓవర్లు, రోడ్ల సెంటర్ మీడియన్లలో నిద్రిస్తున్న నిరాశ్రయులను జీవీఎంసీ నైట్ షెల్టర్లకు తరలించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సాయికాంత్ వర్మ ప్రాజెక్టు డైరెక్టర్ (యూసీడీ) కేవీ పాపునాయుడును ఆదేశించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో అదనపు కమిషనర్ విశ్వనాథన్‌తో కలిసి నైట్ షెల్టర్ల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో రాత్రి పూట నిరాశ్రయులు రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో నిద్రించకుండా వారిని నైట్ షెల్టర్లను తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని, అందుకు మూడు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు నిరాశ్రయులు రాత్రిపూట ఎక్కడబడితే అక్కడ నిద్రించడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి బసకి తీసుకువచ్చిన వారిని మరుసటి రోజు వారికి సంబంధించిన ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు కేసుల్లో ఉన్న మహిళా నిరాశ్రయులను నైట్ షెల్టర్లకు తరలించకుండా ప్రత్యేకంగా ఐసీడీసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా బస కేంద్రాలకు తరలించాలన్నారు. అదనపు కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ నగరంలో ఎన్ని నైట్ షెల్టర్లు నిర్వహిస్తున్నారు. ఏయే షెల్టర్లలో ఎంతమంది నిరాశ్రయులు ఉన్నారు ? వారికి సమకూరుస్తున్న మౌలిక వసతులపై ఆరా తీసి, నిరాశ్రాయులు ఏ ఒక్కరూ రోడ్లపై నిద్రించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి



సతీష్ కుమార్‌ను సత్కరిస్తున్న నాయకులు

మద్దిలపాలెం, ఫిబ్రవరి 16 : ఉత్తరాంధ్రలో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి జన సైనికులు పనిచేయాలని ఆ పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. శివాజీపాలెంలోని సవేరా ఫంక్షన్‌లో శుక్రవారం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సతీష్ కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనన్నారు. వంశీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన జెండాలు ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఇన్‌చార్జిలు పసుపులేటి ఉషాకిరణ్, సందీప్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎడెక్స్ ఒప్పందంతో యువతకు ఉద్యోగ అవకాశాలు

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 16 : రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్‌తో చేసుకున్న ఒప్పందం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్‌తో ఒప్పందం చేసుకున్న కార్యక్రమంలో వీసీ, ఇతర అధికారులు వర్చువల్ విధానంలో కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు విదేశీ వర్సిటీలు అందించే కోర్సులను ఉచితంగా పొందడం, సర్టిఫికేషన్ పూర్తి చేసే అవకాశం అందుకోవడం దీని ద్వారా సాధ్యపడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎడెక్స్ కోర్సుల ఏయూ ఫ్యాకల్టీ ఛాంపియన్ ఆచార్య రాంజీ, తదితరులు పాల్గొన్నారు.

వాసవానిపాలెంలో పోలీసు బందోబస్తు



గ్రామంలో పోలీసుల పహారా

ఎంవీపీ కాలనీ/ పెద వాల్తేరు, ఫిబ్రవరి 16 : వాసవానిపాలెంకు చెందిన మత్స్యకారులు రింగ్ వలలతో వేటకు వెళ్లేందుకు సిద్ధమైనట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి నుంచి పెదజాలరిపేట, వాసవానిపాలెం ప్రాంతంపై నిఘా ఉంచారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల నాయకులతో సమావేశమయ్యారు.

భూ పరిరక్షణలో వృక్షాలు ప్రధానం

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 16 : భూ పరిరక్షణలో వృక్షాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ అన్నారు. శుక్రవారం ఆయన ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం పక్కన నూతనంగా తీర్చిదిద్దిన క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం-ఎంవీపీ కాలనీ, పాండురంగాపురం శాఖల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జోన్-2 జడ్సీగా శైలజావల్లీ

కొమ్మాది, ఫిబ్రవరి 16 : జీవీఎంసీ జోన్-2 కమిషనర్‌గా శైలజా వల్లీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జోన్-1 కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఆమె బదిలీపై ఇక్కడికి రాగా ఇక్కడ పని చేసిన లక్ష్మిని కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం పీడీగా బదిలీ చేశారు.

వామపక్షాల మానవహారం

తగరపువలస, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తగరపువలస కూడలిలో సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు శుక్రవారం మానవహారం చేపట్టాయి. ముందుగా తగరపువలస మెయిన్ రోడ్డులో ర్యాలీ చేసి, అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ విశాఖ స్టీలు ప్లాంటుతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించడానికి బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. కార్మికులకు ఇబ్బందికరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కానూరి రాంబాబు, ఎస్. అప్పలనాయుడు, దుర్గా లక్ష్మీపార్వతి, నరసింగరావు, ఇంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చాలి

ఎండాడ, ఫిబ్రవరి 16 : అన్ని రాజకీయ పార్టీలు తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని ఆ కుల సంఘం నాయకుడు పల్లంట్ల వెంకట రామారావు డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రలోని తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చాలంటూ ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు వెంకట రామారావు (పీవీఆర్) చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ఎండాడ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగా చూడకుండా అన్ని రంగాల్లోనూ ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పాదయాత్ర ఎండాడ ప్రధాన గ్రామం, రాజీవ్‌నగర్, తాటిచెట్లపాలెం, సాగర్‌నగర్ మీదుగా జరిగింది.

మధురవాడలో ముఠా కార్మికుల ధర్నా

మధురవాడ, ఫిబ్రవరి 16 : ముఠా కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ఏపీ ముఠా జట్టు, హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. మన్మథరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీకి అనుబంధంగా ఉన్న ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మధురవాడలో ముఠా కార్మికులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మన్మథరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా ముఠా కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చట్టాలు రాలేదన్నారు. సరకుల లోడింగ్, అన్‌లోడింగ్‌లో కార్మికులు ప్రమాదాలకు గురైతే కనీసం వైద్య సహాయం కూడా అందడం లేదన్నారు. అనంతరం ముఠా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధురవాడ జోన్ సీపీఐ కార్యదర్శి సత్యనారాయణ, ముఠా మేస్త్రీలు ముద్దాడ బంగారయ్య, సూరి వెంకటరెడ్డి, పడగల కృష్ణ, పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన

నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

భీమునిపట్నం, ఫిబ్రవరి 16 : రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దారుల జేఏసీ పిలుపుమేరకు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏళ్ల తరబడి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపకపోవడం విచారకరమన్నారు. తక్షణమే పెండింగ్‌లో వున్న డీఏ బకాయిలు విడుదల చేయాలని, 30 శాతం ఐఆర్ ఇవ్వాలని, 11వ పీఆర్‌సీలో పెండింగ్‌లో వున్న బకాయిలు విడుదల చేయాలని, పింఛన్ అడిషినల్ క్వాంటమ్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ భీమిలి యూనిట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. లోవరాజు, సెక్రటరీ కె. సన్నిబాబు, కాళ్ల సాయిబాబు, కె. ముత్యాలరావు, ఆనందరావు, భీమారావు, కోటేశ్వరరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమాకు గ్రీన్ సిగ్నల్

మద్దిలపాలెం, ఫిబ్రవరి 16 : రాజదాని ఫైల్స్ సినిమాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో మద్దిలపాలెంలోని కిన్నెర థియేటర్‌లో శుక్రవారం మ్యాట్నీ షో నుంచి సినిమాను ప్రదర్శించారు. సినిమా నిలిపివేయాలని వైసీపీ నాయకులు హైకోర్టులో కేసు వేయడంతో గురువారం ప్రదర్శన ఆపేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు స్టే నిరాకరించడంతో సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా థియేటర్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడంతో గురువారం సినిమా ప్రదర్శన నిలిపామని, హైకోర్టు స్టే ఎత్తివేయడంతో మ్యాట్నీ నుంచి సినిమాను ప్రదర్శిస్తున్నామన్నారు. కాగా సినిమా ప్రదర్శనపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

రేపటి నుంచి భారతీయ సంస్కృతిపై చర్చా వేదిక

సిరిపురం, ఫిబ్రవరి 16 : ఎంవీపీ కాలనీలోని ఐఐఏఎంలో శివానంద సుపథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతిపై ఈనెల 18, 19 తేదీల్లో అంతర్జాతీయ చర్చా వేదిక నిర్వహించనున్నట్టు ఛైర్మన్ ఆఫ్ సింపోజియం, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆర్. రాఘవేంద్రన్, డైరెక్టర్ ప్రొఫెసర్ వై. సుదర్శన్‌రావు తెలిపారు. శుక్రవారం వారు హోటల్ మేఘలయాలో చర్చా వేదిక పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత సాంస్కృతిక చరిత్ర పునర్నిర్మాణం, సంశయాలు, దృక్పథాలు అన్న అంశంపై రెండు రోజుల పాటు ఈ చర్చ ఉంటుందన్నారు.

సాగర తీరంలో హరినామ నగర సంకీర్తన



ర్యాలీలో పాల్గొన్న హరేకృష్ణ మూమెంట్ సభ్యులు

బీచ్ రోడ్డు, ఫిబ్రవరి 16 : బీచ్‌రోడ్డులోని తాళ్లపాక అన్నమాచార్యుల విగ్రహం నుంచి పాండురంగాపురం స్వామి మందిరం వరకు హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో విశ్వ శాంతి కోరుతూ శుక్రవారం సాయంత్రం హరినామ నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా హరేకృష్ణ మూమెంట్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించన భక్తదాస మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కులం, మతం, జాతి వివక్షతో గొడవలు జరుగుతున్నాయని, అందరూ హరే కృష్ణ జప యజ్ఞంతో సంకీర్తనలు చేయడం వల్ల ప్రశాంతత పొందుతారని చెప్పారు.

క్రీడాకారుడికి ఎమ్మెల్యే వెలగపూడి అభినందనలు

ఆరిలోవ, ఫిబ్రవరి 16 : క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని తూర్పు ఎమ్మెల్యే వెలగ పూడి రామకృష్ణబాబు అన్నారు. ఇటీవల కొలంబోలో ఇండియన్ యోగ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన యోగ పోటీల్లో పాత డెయిరీ ఫారానికి చెందిన 73 ఏళ్ల కాకర్ల ఉమామహేశ్వరరావు గోల్డ్ మెడల్ సాధించారు. ఈమేరకు ఎమ్మెల్యే శుక్రవారం తన కార్యాలయంలో అతన్ని అభినందించారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభం

మధురవాడ, ఫిబ్రవరి 16 : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పనులకు జీవీఎంసీ రూ. 2.5 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. గత నెలలో వైసీపీ నాయకులు వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన తరువాత థర్డ్ పార్టీ వెరిఫికేషన్‌కు వెళ్లడంతో ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. ఎట్టకేలకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో పనులను ప్రారంభించారు. రెండు నెలల్లో నిర్మాణం పూర్తిచేయనున్నట్టు కాంట్రాక్టర్ తెలిపారు.

తీరిన తాగునీటి సమస్య

సింహాచలం, ఫిబ్రవరి 16 : సింహగిరిపై ఏళ్ల తరబడి ఆవాసం ఉంటున్న గిరిజనుల తాగునీటి సమస్య ఎట్టకేలకు తీరింది. కార్పొరేటర్ నరసింహం గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో పర్యటించగా మహిళలు తాగునీటి ఇబ్బందులు గురించి వివరించారు. దీనిపై స్పందించిన ఆయన గ్రామంలో రెండు ట్యాంకులు ఏర్పాటు చేసి ప్రతిరోజు రెండు గంటల పాటు కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు గంగ్రెడ్డి వెంకటరమణ, గెడ్డపు సన్యాసి పాల్గొన్నారు.

బోరుబావి ప్రారంభం

మధురవాడ, ఫిబ్రవరి 16 : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని స్వతంత్ర నగర్ కాలనీలో శుక్రవారం తాగునీటి బోరుబావిని వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ ప్రారంభించారు. కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో కార్పొరేటర్ ఈ విషయాన్ని కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు జీవీఎంసీ నిధులతో బోరుబావిని తీయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, నాగోతి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

106 (2) జీవో రద్దయ్యే వరకు పోరాటం

ఆనందపురం, ఫిబ్రవరి 16 : పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 106(2) జీవోను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని లారీ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం వారు దుక్కవానిపాలెం లారీ చెక్ పోస్ట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొట్టకూటి కోసం డ్రైవర్ల వృత్తి చేపట్టి ఎన్నో కష్టమైన పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలకు తమను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే లారీ డ్రైవర్లకు పదేళ్ల జైలు, రూ. 7 లక్షల జరిమానా విధించడం సరికాదని తెలిపారు. కేంద్రం తక్షణమే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీను, కార్యదర్శి కోరాడ శ్రీను, క్యాషియర్ రెడ్డి శ్రీరాములు, గౌరవాధ్యక్షుడు కోరాడ గురునాయుడు, బంక నారాయణప్పడు, విశాఖ జిల్లా డ్రైవర్లు, ఓనర్లు క్వారీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రమణ, కార్యదర్శి కె. రమణ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, ఫిబ్రవరి 16 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం కమనీయంగా సాగింది. వేకువజామున స్వామివారికి సుప్రభాతాది ప్రభాత సేవలు జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ఆలయ పురాతన రాతి రథంపై అధిష్ఠింపజేసి తొలుత రథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆదే వేదికపై 9.30 గంటలకు భక్తుల గోత్రనామాలతో అర్చకులు సంకల్పించి, పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనం, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. కాగా ఈఓ సింగల శ్రీనివాసమూర్తి శుక్రవారం కృష్ణాపురం నృశింహవనంలో రథసప్తమి సందర్భంగా భక్త బృంద ముద్రించిన 'ఆదిత్య హృదయం' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యప్రదాత సూర్యభగవానుడని, ఆయన కటాక్షంతో అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు ఉండాలని కోరారు.

ఆలిండియా అథ్లెటిక్స్‌లో ఎల్లాజీకి పతకాలు


ఎల్లాజీని అభినందిస్తున్న పోర్టు అథారిటీ కార్యదర్శి వేణుగోపాల్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఫిబ్రవరి 16: అఖిల భారత మేజర్ పోర్ట్సు అథ్లెటిక్స్‌చాంపియన్‌షిప్ మీట్‌లో విశాఖ పోర్టు అథారిటీ అథ్లెట్ ఆర్.ఎల్లాజీ మూడు పతకాలు సాధించారు. పారాదీప్‌లో జరిగిన ఈ మీట్‌లో ఆయన అద్భుతంగా రాణించి డిస్కస్ త్రో, షార్ట్‌పుట్ ఈవెంట్లలో స్వర్ణ పతకాలు, లాంగ్ జంప్‌లో రజతం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం పోర్టు అథారిటీ కార్యదర్శి వేణుగోపాల్ ఎల్లాజీని అభినందించారు.

రామ్‌చరణ్ సినిమాకు ఆడిషన్స్


ఆడిషన్ ఇచ్చేందుకు వచ్చి నటీనటులు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16: మెగా కుటుంబ సభ్యుడు రామ్‌చరణ్ నటించనున్న 16వ సినిమా షూటింగ్ కోసం శుక్రవారం రైల్వేన్యూకాలనీలోని శ్రీకన్య సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న ఓ హోటల్‌లో ఆడిషన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి నటీనటులు హాజరయ్యారు. .

రాష్ట్రస్థాయికి నమూనాలు ఎంపిక


అభినందిస్తున్న డీఈవో చంద్రకళ

సీతమ్మధార, ఫిబ్రవరి 16: ఇన్‌స్పైర్ మనక్ జిల్లాస్థాయి పోటీలు శుక్రవారం గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో జరిగాయి. ఈ పోటీల్లో 60 ప్రాజెక్టులతో విద్యార్థులు పాల్గొన్నారు. అందులో రాష్ట్రస్థాయికి ఐదు ప్రాజెక్టులు మాత్రమే ఎంపికయ్యాయి. వీటిలో ఎస్ఎంసీహెచ్ స్కూల్ విద్యార్థులకు స్థానం లభించింది. రోలింగ్ స్పీడ్ బ్రేకర్లు ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు డీఈవో ఎల్.చంద్రకళ, డీవై డీఈవో గౌరీశంకర్, హెచ్ఎం రాంప్రసాద్ బాల మేధావి పి.గణేశ్‌ను, సహకరించిన గైడ్ టీచర్లను అభినందించారు.

అలరించిన సంగీత కచేరి



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16 : గ్రేటర్ 26వ వార్డు లలితానగర్‌లోని లలితాపీఠంలో లలితా చంద్రశేఖర్ శిష్య బృందంతో ముత్తుస్వామి దీక్షితులు కమలాంబ నవావరణ కృతులు ఆలాపన కార్య క్రమం నిర్వహించారు. అలాగే, అమ్మవారి గేయాలను గానం చేశారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు


అల్లిపురం వెంకటేశ్వరుని ఆలయంలో ఆదిత్యుడు

అల్లిపురం, ఫిబ్రవరి 16: అల్లిపురం వెంకటేశ్వర మెట్ట వద్దనున్న శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలోని ఉపాలయంలో ఉషాఛాయాదేవి సమేత శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు పి.కేశవాచార్యులు, రఘునాథాచార్యుల స్వామి వారిని సర్వాంగ సుందరంగా పూలమాలలతో అలంకరించి శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు యల్లపు హరికృష్ణ,యల్లపు హేమంత్, ఆధ్యాత్మికవేత్త ఎం.వి రాజశేఖర్ నేతృత్వంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

మురళీనగర్; గ్రేటరు 51వవార్డు మాధవధార గాంధీనగర్‌లో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఇక్కడి హరిహర క్షేత్రంలోని శ్రీ సూర్యనారాయణ మందిరంలో ఉదయం నుంచి పండితులు రామకృష్ణ, మేఘనాథ్ స్వామివారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అనంతరం గ్రామ వాసులంతా కలసి ఒకే పాత్రలో స్వామికి ప్రసాదం తయారు చేసి నివేదించారు.

విద్యార్థుల సూర్య నమస్కారాలు

సీతమ్మధార: స్థానిక ఎస్ఎంసీహెచ్ పాఠశాలలో యోగా టీచర్ వాణి విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. రథసప్తమి ప్రత్యేకతను వివరించారు. హెచ్ఎం రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న మహిళలు


సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

'భారతీయ సంస్కృతిలోనే నాస్తికవాదం'


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రచయితలు, వక్తలు

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 16: భారతీయ సంస్కృతిలోనే నాస్తికవాదం ఉందని... దీన్ని తొక్కిపెట్టి ఆస్తికవాదాన్ని విస్తరింపజేశారని వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో భారతీయ నాస్తికవాదం, భగవద్గీత ఒక అవలోకనం పుస్తకాలవిష్కరణ కార్యక్రమాన్ని మార్కిస్ట్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. భారతీయ నాస్తికవాదం పుస్తకాన్ని ఆచార్య అంజయ్య పరిచయం చేయగా ఆచార్య కేఎస్ చలం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేఎస్ చలం మాట్లాడుతూ ఇది అధ్యయనం చేయాల్సిన పుస్తకమని అభిప్రాయపడ్డారు. భగవద్గీత ఒక అవలోకనం పుస్తకాన్ని ప్రముఖ రచయిత వృద్ధుల కల్యాణరామారావు ఆవిష్కరించగా మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ పరిచయం చేశారు.పుస్తక రచయిత ఆచార్య జి.రామకృష్ణ, అనువాద రచయితలు వివిన మూర్తి, రెంటాల శ్రీవెంకటేశ్వరరావు తమస్పందన తెలియజేశారు. మాజీ ఎమ్మెల్సీ శర్మ మాట్లాడుతూ కుల వ్యవస్థను విస్తరణకు భగవద్గీత ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానం ఆంజనేయులు, చలసాని రాఘవేంద్రరావు, ఆచార్య బాబయ్య, ఉప్పలరాజు, విశాఖ వర్మ, రచయితలు, కవులు పాల్గొన్నారు.

తెలగలను బీసీ జాబితాలో చేర్చాలి

» ఉత్తరాంధ్ర సంఘు కన్వీనర్ వెంకట రామారావు


పాదయాత్ర చేస్తున్న వెంకట రామారావు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16 : ఉత్తరాంధ్ర పరిధిలోని తెలగ కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలని తెలగ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ పల్లంట్ల వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు పాదయాత్ర చేస్తూ శుక్రవారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ కల్పించి చట్ట సభల్లో తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా రాజకీయ పార్టీల అధినేతలను కోరారు. కార్యక్రమంలో నాయకులు పలిశెట్టి అప్పన్న, పోతలన కన్నప్పడు, జక్కంపూడి సత్తిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేన నేతల సంఘీభావం

మద్రిపాలెం: తెలగా సంఘ నేత పులగంట్ల వెంకటరామారావు చేపట్టిన పాదయాత్రకు జనసేన ఉత్తర నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్ తదితరులు బిర్లా జంక్షన్‌వద్ద ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర విజయవంతం కావాలని, తెలగలను బీసీలో చేర్చాలనే డిమాండ్ నెరవేరాలని ఆకాంక్షించారు. వెంకటరామారావును ఘనంగా సత్కరించారు. జనసేన నాయకులు నీరుకొండ దివాకర్, తమ్మల త్రినాథ్, ముమ్మిన నాగమణి, సిద్ధాంతి అప్పారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు యూనిఫారాలు పంపిణీ

జ్ఞానాపురం, ఫిబ్రవరి 16: దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు కందుల నాగరాజు ఆధ్వర్యంలో జ్ఞానాపురం రైల్వే స్టేషన్ భీమేశ్వర ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం ఆటోడ్రైవర్లకు యూనిఫారాలు పంపిణీ చేశారు.పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాబోయే జనసేన-టీడీపీ ప్రభుత్వానికి ఆటో డ్రైవర్లు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంకు వెంకటేశ్వరరావు, ఆంథోని శేఖర్, ఆటోస్టాండ్ నాయకులు శ్రీనివాస్, గిరికుమార్, లలిత,హేమ, సునీత, కుమారి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లా... వైసీపీ కార్యకర్తలా?

» టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్


మాట్లాడుతున్న మహ్మద్ నజీర్

మహారాణిపేట, ఫిబ్రవరి 16: వలంటీర్లు స్వచ్ఛంద సేవకులా.. వైసీపీ కార్యకర్తలా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్లు నా కార్యకర్తలు... సైనికులు అని ముఖ్యమంత్రి జగన్ అంటుండంతో అనుమానం వస్తోందన్నారు. రాష్ట్రంలో సుమారు 2.55 వేల మంది వలంటీర్లకు 55 నెలలుగా రూ. 7,666 కోట్లు వేతనాలుగా అందించార న్నారు. ఫోన్‌ల రీచార్జీ కోసం సుమారు రూ. 200 కోట్లు చెల్లించారని పేర్కొన్నారు. అలాగే, మరో రూ. 1300 కోట్లతో ఇతర అవసరాలకు ఇలా జగన్ గద్దె దిగే లోపు సుమారు 10 వేల కోట్లకుపైగా వలంటీర్ల వ్యవస్థకు ప్రభుత్వ సొమ్ము చెల్లించనుందన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకున్నా, వైసీపీ సేవ చేస్తున్న వలంటీర్లకు మాత్రం వేల కోట్లు వెచ్చించడం ఏమేరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కేవలం రూ. 5 వేల వేతనంతో వలంటీర్లను మరోవైపు బానిసలుగా చూస్తున్నార్నారు. వలం టీర్లను ఎన్నికల ఎన్నికల విధులకు దూరంగా ఉంచేలా ఎన్నికల సంఘం చూడాలని డిమాండ్ చేశారు. నాయకులు అబ్దుల్ చిన రహమాన్, మహ్మద్‌గౌస్ ,చిన్నా పాల్గొన్నారు.

నాకౌట్ దశకు చేరిన యూసీసీ టీ20 క్రికెట్ టోర్నీ



కల్యాణ్ కుమార్‌కు అవార్డునందిస్తున్న శ్రీనివాసురెడ్డి

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఫిబ్రవరి 16: యూసీసీ టీ -20 క్రికెట్ టోర్నీ నాకౌట్ దశకు చేరింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో రైల్వేస్, సోలో సీసీ, గెలాక్సీ సీసీ, సిమండ్స్ బ్లూస్ జట్లు గెలుపొందాయి. రైల్వే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రైల్వేస్ 19 పరుగుల తేడాతో వైజాగ్ వెటరన్స్‌పై విజయం సాధించింది. కళ్యాణ్‌కుమార్‌కుగాడెం డెంటల్ హాస్పిటల్స్ జీఎం శ్రీనివాస్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ద ప్లెయిర్ అవార్డు నిచ్చారు.ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గెలాక్సీ సీసీ 148 పరుగుల భారీ తేడాతో ఆతిథ్య యూసీసీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గెలాక్సీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 239 పరుగుల భారీ స్కో రు చేయగా, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన యూసీసీ 16.3 ఓవర్లలో 91 పరుగులకు ఓట మి చెందింది. మరో మ్యాచ్‌లో సిమండ్స్ బ్లూస్ నాలుగు వికెట్ల తేడాతో వైజాగ్ బ్లూస్‌పై గెలుపొందింది.

కన్యాకుమారి- డిబ్రుగర్ మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వయా విశాఖ మీదుగా కన్యాకుమారి, డిబ్రుగర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 06103 నంబరు గల రైలు ఈనెల 16, మార్చి 1, 15, 29న (ప్రతి శుక్రవారం) సాయంత్రం 5.25 గంటలకు కన్యాకుమారిలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.45 గంటలకు విశాఖ, సోమవారం రాత్రి 8.50 గంటలకు డిబ్రుగర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06104 నంబరు గల రైలు ఈనెల 21, మార్చి 6, 20, ఏప్రిల్ 3న (ప్రతి బుధవారం) రాత్రి 7.55 గంటలకు డిబ్రుగర్‌లో బయలుదేరి మూడోరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖ, శనివారం రాత్రి 9.55 గంటలకు కన్యాకుమారి చేరుతుంది. అలాగే 06105 నంబరు గల రైలు ఈనెల 23, మార్చి 8, 22, ఏప్రిల్ 5న (ప్రతి శుక్రవారం) సాయంత్రం 5.25 గంటలకు కన్యాకుమారిలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.45 గంటలకు విశాఖ, సోమవారం రాత్రి 8.50 గంటలకు డిబ్రుగర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06106 నంబరు గల రైలు ఈనెల 28, మార్చి 13, 27, ఏప్రిల్ 10న (ప్రతి బుధవారం) రాత్రి 7.55కు డిబ్రుగర్‌లోబయలుదేరి మూడోరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖ, శనివారం రాత్రి 9.55 గంటలకు కన్యాకుమారి చేరుతుంది.

టాటా, యర్నాకులం ప్రత్యేక రైలు పొడిగింపు

వయా దువ్వాడ మీదుగా టాటా, ఎర్నాకులం మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్ల సర్వీసులను మరో రెండు ట్రిప్పులు పొడిగించారు. 08189 నంబరు గల టాటా-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ఈనెల 19, 26వ తేదీల్లో...తిరుగు ప్రయాణంలో 08190 నంబరు గల ఎర్నాకులం-టాటా ఎక్స్‌ప్రెస్ ఈనెల ఈనెల 22, 29వ తేదీల్లో అందుబాటులో ఉంటుందని సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి పేర్కొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు.. రూ. 2.64 లక్షల స్వాధీనం

మహారాణిపేట, ఫిబ్రవరి 16: టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం జగదాంబ సెంటర్‌లోని ఓప్రముఖ హోటల్‌పై దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుచి సుమారు రూ. 2.64 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో ఓ పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఉన్నట్టు సమాచారం. మహారాణిపేట పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోకేశ్ శంఖారావంను విజయవంతం చేయండి

» టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్


మాట్లాడుతున్న పాశర్ల ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బాబు శనివారం నుంచి విశాఖ జిల్లాలో చేపట్టనున్న శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయాలని విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంఖారావం కార్యక్రమం ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పూర్తిచేశారని, శనివారం ఎస్.కోట నుంచి పెందుర్తి, భీమిలిలో జరిగే లోకేశ్ సభల్లో పాల్గొంటారన్నారు. ఆదివారం నగరంలో విశాఖతూర్పు, దక్షిణ, పశ్చిమనియోజకవర్గాలు, సోమవారం విశాఖ ఉత్తర, గాజువాకలో లోకేశ్ సభలు ఉంటాయన్నారు. శనివారం నుంచి మూడురోజుల పాటు జరగనున్నశంఖారావం సభలకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.సమావేశంలో నాయకులుసతివాడ శంకరరావు, పైడిరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మాధవధార, ఫిబ్రవరి 16 ; గ్రేటర్ 51వవార్డులో శుక్రవారం అభివృద్ధి నిర్మాణాలకు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కె.కె.రాజు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. అంబేద్కర్ కాలనీలో కళావేదిక, విద్యానగర్, రాజీవ్‌నగర్‌లలో బీటీ రోడ్లు, ఉడాకాలనీ, గాంధీనగర్‌లో సీసీ కాలువలు తదితర రూ. 2. 34 కోట్లతో పనులు చేపట్టనున్నారు. వైసీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ.రమణికుమారి, కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

గుడి ముఖద్వారానికి ...

కంచరపాలెం: గ్రామాభివృద్ధిలో ప్రజలు సహకార అవసరమని జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు అన్నారు. శ్రీనివాసనగర్‌లోని కాళీమాత ఆలయం ప్రధాన ముఖద్వారం నిర్మాణానికి కొంత మంది స్థానిక దాతల సహకారంతో గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ ద్వారం నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన గుర్రై ఈశ్వరరావు, దాసరి దుర్గ, రాజును అభినందించారు.

యువత కోసమే నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవ్

» నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి విశాఖ జిల్లా అధికారి మహేశ్వరరావు


మాట్లాడుతున్న జిల్లా అధికారి మహేశ్వరరావు

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 16: దేశ పార్లమెంట్‌ను యువతకు పరిచయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవ్ పేరిట కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారి జి.మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఉత్సవం సందర్భంగా విశాఖపట్నం, అనకాపల్లి ,అల్లూరి సీతారామ రాజు జిల్లాలకు సంబంధించి వక్తృత్వ పోటీలు శుక్రవారం నిర్వహించినట్లు తెలిపారు. శ్రీకాకుళం, యానాం జిల్లాల అభ్యర్థులకు శనివారం ఎంపిక జరుగుతుందన్నారు. 18 నుంచి 25 ఏళ్లలోపు యువతీ, యువకులు నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. మేకింగ్ ఇండియా గ్లోబల్ లీడర్, ఆత్మనిర్భర్ భారత్ టు వికసితభారత్, ఎంపోరింగ్ ది ఫ్యూచర్ అంశాల్లో ఒకదానిని ఎంపిక చేసుకుని కనీసం నాలుగు నిమిషాల పాటు యువత ప్రసంగించాలని వివరించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం కావాలన్నారు. విజేతల్లో కనీసం ఇద్దరికి పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం లభిస్తుందన్నారు. మొదటి నిలిచినవారికి రెండు లక్షల బహుమతి, ద్వితీయ స్థానానికి రూ.1.50లక్షలు, తృతీయ బహుమతిగా రూ.లక్ష అందజేస్తారన్నారు. జిల్లాస్థాయి న్యాయనిర్ణేతలుగా డా.జె.అరుణ, కె.అనిత, డా.శీతల్, డా.కె. రాజశేఖర్, ఎన్.నాగేశ్వరరావు వ్యవహరించారు.

ఉద్యోగుల ఆందోళన

» నేడు ధర్నాకు పిలుపు


ఎన్‌జీవో భవనం ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

మహారాణిపేట: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు ఏపీఎన్‌జీవో భవన్ వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే, శనివారం నిర్వహించనున్న ధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జేఏసీ చైర్మన్ కె ఈశ్వరరావు, కన్వీనర్ ఆర్ గౌరీ శంకర్ , నారాయణరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ రంగంలో ప్రైవేటు సంస్థలకు అవకాశాలు



సీఐఐ సదస్సులో పాల్గొన్న ఈఎన్‌సీ చీఫ్ రాజేశ్ పెంధార్కర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆత్మ నిర్భర భారత్ కింద దేశీయ తయారీకి ప్రోత్సాహం ఇవ్వడంతో రక్షణ రంగంలో ప్రైవేటు సంస్థలకు అనేక అవకాశాలు ఉన్నాయని తూర్పు నౌకాదళం ప్రధానాధికారి వైస్‌అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ అన్నారు. స్థానిక హోటల్‌లో శుక్రవారం సీఐఐ నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరయ్యారు. 2035 నాటికి నేవీ 170 నౌకలు, సబ్‌మెరైన్లు సమకూర్చుకోవాలని నిర్ణయించిందని, ప్రైవేటు సహకారం లేకపోతే వాటిని దేశీయంగా తయారుచేయడం వీలుకాదన్నారు. ప్రస్తుతం వివిధ షిప్‌యార్డుల్లో 65 నౌకలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో సదరన్ చైర్మన్ కమల్‌బాలి, ఎం.లక్ష్మీప్రసాద్, శంకర్ వానావరయర్, థామస్, రమేశ్ రామదురై తదితరులు పాల్గొన్నారు.

మిలాన్ నేపథ్యంలో ముస్తాబవుతున్న రోడ్లు


డాక్‌యార్డు సమీపంలో మెరిసిపోతున్న రోడ్డు

మల్కాపురం, ఫిబ్రవరి 16 : విశాఖ వేదికగా తూర్పు నౌకదళం ఆధ్వర్యంలో త్వరలో జరగనున్నమిలాన్ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంత రహదారులు ముస్తాబవుతున్నాయి.మిలాన్‌ను తిలకించడానికి వచ్చే దేశ, విదేశాల ప్రతినిధులు రాకపోకలు సాగించే మార్గాలన్నింటిని సుందరంగామారుస్తున్నారు. ఇప్పటి వరకు గోతులతో ఉన్న రోడ్లు ప్రస్తుతం మెరిసిపోతున్నాయి. ముఖ్యంగా కాన్వెంట్ వంతెన, డాక్‌యార్డు , సింధియా రహదారులు, ఫుట్‌పాత్‌లను అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఫుట్‌పాత్‌లకు రంగులు వేస్తున్నారు. రాత్రివేళల్లో రహదారి పనులు చేపడుతున్నారు. దీంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సీతమ్మధార, ఫిబ్రవరి 16 : నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9-30 నుంచి సాయంత్రం 4-30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సీతమ్మధార, అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏరియా, నిఖిత హాస్పిటల్ ఏరియా, బాలయేసు చర్చి ఏరియా, డాక్టర్స్ కాలనీ, ఏపీఎస్ఈబీ కాలనీ, అంబేద్కర్ నగర్, ఏఎస్ ఎన్‌క్లేవ్, వైజాగ్ హైట్స్ ప్రాంతాల్లో వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేటి నుంచే శంఖారావం

... 5వ పేజీ తరువాయి

అడుగుపెట్టనున్నారు. యువనేత పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో పార్టీ నేతలు నిమగ్నమై ఉన్నారు.

వేపగుంట సభకు భారీ ఏర్పాట్లు

» పర్యవేక్షించిన మాజీ మంత్రి బండారు, నేతలు

వేపగుంట : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం నిర్వహించే శంఖారావం సభకు వేపగుంట సమీపంలోని కృష్ణరాయపురం ఎగ్జిబిషన్ గ్రౌండ్ సిద్ధమైంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకు సభ జరగనుండడంతో హాజరయ్యే ప్రజలకు ఎండ వేడి తగలకుండా షామియానాలను ఏర్పాటుచేశారు. సభా ప్రాంగణానికి ముందు భాగం నుంచి కార్యకర్తలు ప్రవేశించేందుకు వీలుగా ఒక మార్గం, సభా వేదిక మీదకు వీవీపీలంతా చేరుకునేలా మరో మార్గాన్ని ఏర్పాటుచేశామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు వివరించారు. జిల్లాలో జరగనున్న మొదటి శంఖారావం సభ కానుండడంతో సుమారు పది వేల మందికి తగ్గకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు, బూత్ ఏజెంట్లు, ఐ టీడీపీ, యూత్ నాయకులు, వార్డుల అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలు, జనసైనికులు, వీరమహిళలు హాజరుకానున్నారని, వీరందరికీ సభా ప్రాంగణంలో భోజన సదుపాయాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. భోజనానంతరం వారితో లోకేశ్ సమావేశమవుతారని, రానున్న ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ దిశా నిర్దేశం చేస్తారన్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. కాగా సభా ప్రాంగణాన్ని జోన్ 6 ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఏర్పాట్లపై మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఏసీపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీను, పార్టీ నేతలు బొబ్బర నరసింహనాయుడు, కరక దేముడు, మామిడి కిరణ్, గంట్ల దివాకర్, గాంధీ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో నాగబాబు నివాసం

... 5వ పేజీ తరువాయి

కేంద్రంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే నాగబాబుతోపాటు ఇతర సిబ్బంది ఉండడానికి పది ఇళ్లను అద్దెకు తీసుకున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటుకు అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఒక భవనాన్ని ఎంపిక చేశారు. ఈ భవన యజమాని చోడవరంలో ఒక విద్యా సంస్థను నిర్వహిస్తున్నారు. కొంతకాలం క్రితం ఆయన జనసేన పార్టీలో చేరారు.

గెడ్డ భూమి కబ్జా

... 5వ పేజీ తరువాయి

స్థానికులు పేర్కొంటున్నారు.

అది ప్రభుత్వ భూమి

- తహసీల్దార్ హేమంత్‌కుమార్

భూముల ఆక్రమణపై ఆనందపురం తహసీల్దార్ హేమంతకుమార్‌ను వివరణ కోరగా...సర్వే నంబరు 129లో ఉన్నది వాగు పోరంబోకు భూమి అని తెలిపారు. భూములను చదును చేస్తున్నారని తెలిసి అక్కడకు వెళ్లి పనులు నిలుపుదల చేయించి, హెచ్చరిక బోర్డులు పెట్టామన్నారు. హెచ్చరిక బోర్డులు పెట్టినా అక్కడ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పగా జేసీబీని పంపించి వాటిని కొట్టించి వేస్తామని చెప్పారు.

దక్కని ఆసరా

... 5వ పేజీ తరువాయి

అవసరమైన నిధులు లేకపోయినప్పటికీ సీఎం బటన్ నొక్కేస్తున్నారు. అటువంటి సందర్భాల్లో మరింత జాప్యం జరుగుతోంది. సీఎం బటన్ నొక్కిన తరువాత ఒకరి ఖాతాలో జమ అయి...మరొకరి ఖాతాలో జమ కాక పోవడంతో లబ్ధిదారుల్లో ఆందోళన పెరుగుతోంది. గ్రామ స్థాయిలో ఉండే సచివాలయ సిబ్బంది, సదరు శాఖల సహాయకులను లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెందుర్తి, ఫిబ్రవరి 16: రాంపురం ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. చినముషిడివాడ, రాంపురం, గొల్లపేట, ఎస్సీకాలనీ, గండిపేట, చిలకపేట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

ఘనంగా వెంకన్న ఆలయ వార్షికోత్సవం

పెదగంట్యాడ, ఫిబ్రవరి 16: వాంబేకాలనీలోని స్వయంభూ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆరో వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా ఆలయ ఆవరణలో సూర్యనమస్కారాలు, ఆరాధనలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, దొడ్డి రమణ సారథ్యం వహించారు. పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

అభయాంజనేయ తీర్థ మహోత్సవం


నరవలో ఆంజనేయస్వామి

గోపాలపట్నం, ఫిబ్రవరి 16: నరవ గ్రామంలో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ తీర్థ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేకాలంకరణ చేసిన అనంతరం పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నేటి నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

అక్కిరెడ్డిపాలెం, ఫిబ్రవరి 16: అనకాపల్లి జిల్లా నాగులాపల్లిలో ఈనెల 17 నుంచి రాష్ట్రసాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజేశ్వరి, అధ్యక్షుడు పి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెతకంశెట్టి అప్పలనరసింహం జయంతోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు ఫ్లడ్‌లైట్ల వెలుగులో పోటీలు నిర్వహించనున్నామన్నారు. మహిళల విజేతలకు రూ.40 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు, మూడవ, నాల్గో బహుమతులుగా రూ.20 వేలు, రూ.10 వేలు ఇస్తామన్నారు. పురుష విజేతలకు ప్రథమం రూ.20 వేలు, ద్వితీయం రూ.15 వేలు, మూడు,నాలుగు స్థానాలకు రూ.10 వేలు, రూ.5 వేలు బహుమతులుంటాయన్నారు. పోటీలలో పాల్గొనదలచినవారు 76800 05666 నంబరులో సంప్రదించాలన్నారు.

గొన్నా అధ్యాపకురాలికి డాక్టరేట్


పార్వతిని అభినందిస్తున్న హేమచంద్‌నాయుడు తదితరులు

అగనంపూడి, ఫిబ్రవరి 16: స్థానిక గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఇందూరి పార్వతికి ఏయూ డాక్టరేట్ లభించింది. విమన్ ఇన్‌ది నొవెల్స్ ఆఫ్ సుధామూర్తి సెలెక్ట్ స్టడీ అనే అంశంపై పరిశోధనకు గాను ఆమెకు ఈ పట్టా ప్రదానం చేశారు. ఈమేరకు శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గొన్నా హేమచంద్‌నాయుడు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీఎస్ఎన్. మూర్తి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఈగెల్ :** జగదాంబ, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శరత్, సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్ (పెందుర్తి).
- **ఈగెల్ :** మెలోడి, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం),
- **అంబాజీపేట మ్యారేజి బ్యాండు :** సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస)
- **భీర :** కిన్నెర, మౌర్య (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **కిస్మత్ :** శ్రీలక్ష్మీనరసింహ (104 ఏరియా), విశేష్ (గాజువాక),
- **కెప్టెన్ మిల్లర్ :** వెంకటేశ్వర
- **నా సామిరంగ :** శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **హనుమాన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శారద, గోకుల్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), రాములమ్మ (తగరపువలస)
- **గుంటూరు కారం :** సంగం, లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 20, టమాటా 18, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 50, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 44, బీరకాయలు 44, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 18, క్యాబేజి 20, క్యారెట్ 24, దొండకాయలు 40, బంగాళదుంపలు 15, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 106, బరబాటి 28, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 110, గోరుచిక్కుడు 40, దోసకాయలు 28, వె ల్లుల్లి (పెద్దవి) 310, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 46, ఆగాకర 52, పొటల్స్ 62, కీరదోస 32, కాప్సికమ్ 55, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 52, చిలగడదుంపలు 30, కంద 54, దేముడు చిక్కుడు 40, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 60, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	555
విజయనగరం	559
శ్రీకాకుళం	559

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	115
ఫారం ధర	--	135
విత్ స్కిన్	--	240
స్కిన్‌లెస్	--	250

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..

పారిశ్రామిక ప్రాంతంలో విజయవంతమైన సమ్మె

మల్కాపురం, ఫిబ్రవరి 16 : పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక సమ్మె విజయవంతమైంది. హెచ్‌పీసీఎల్‌లో విస్తరణ పనులు చేపడుతున్న ఎల్అండ్‌టీ సంస్థ కార్మికులకు నిరసనలో పాల్గొనవద్దని యజమాన్యం హుకుం జారీచేసింది. విషయం తెలుసుకున్న కార్మిక సంఘాల నాయకులు తెల్లవారుజామున మూడుగంటలకే హెచ్‌పీసీఎల్ అన్ని గేట్ల వద్దకు చేరుకొని కార్మికులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. నాలుగు గంటలకే చేరుకున్న వేలాది మంది కార్మికులను వెనుదిరగాలని కోరారు. కొంతమంది లోపలకు వెళ్లే ప్రయత్నం చేయడంతో పలువురు ఆందోళనకారులు కార్మికులపై రాళ్లు విసిరారు. కార్మికులు అక్కడి నుంచి భయంతో పరుగులుతీసి మెయిన్ రోడ్డుకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పలువురు నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పోరాటం మీ భవిష్యత్తు కోసమేనని, మద్దతు ఇవ్వాలని. వ్యతిరేకించి కర్మాగారంలోకి వెళ్లడం సబబుకాదని వివరించారు. అనంతరం పారిశ్రామిక ప్రాంతంలో రహదారులన్నీ కార్మికులతో నిండిపోయాయి. కార్మిక సమ్మెతో అన్ని పరిశ్రమల్లో బంద్ ప్రభావం కనిపించింది. కనీసం పది శాతం మంది కార్మికులు కూడా విధులు చేపట్టలేదు. అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులంతా మల్కాపురం మెయిన్ రోడ్డు నుంచి కోరమాండల్ ఎరువుల కర్మాగారం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. హక్కులు కాపాడుకుందాం.. కార్మిక చట్టాలను అణగతొక్కితే సహించేది లేదు... అంటూ నినాదాలు చేశారు. ర్యాలీతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ బంద్‌లో సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఇంటక్ ప్రధాన కార్యదర్శి బోగవిల్లి నాగభూషణం, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు



హెచ్‌పీసీఎల్ గేటు వద్ద మాట్లాడుతున్న నక్కా లక్ష్మణరావు



భెల్ హెచ్‌పీవీపీ మెయిన్‌గేటు ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

నక్కా లక్ష్మణరావు, ఏఐటీయూసీ ముఖ్యనాయకుడు కసిరెడ్డి సత్యనారాయణ, సత్యాంజనేయ, రాంబాబు, బీఎస్‌పీ నాయకులు జయ, రాము పాల్గొన్నారు.

నేవల్ డాక్‌యార్డు వద్ద..

డాక్‌యార్డు వద్ద నేవల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు, రైతులకు మద్దతుగా బంద్ చేపట్టారు. విశాఖ డిఫెన్స్ కో ఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు జరిగిన బంద్‌లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

భెల్ హెచ్‌పీవీపీలో సమ్మె పాక్షికం

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీలో సమ్మె పాక్షికంగా జరిగింది. అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏ షిఫ్టు నుంచి కర్మాగారం మెయిన్‌గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. కార్మికులను, అధికారులను అడ్డుకున్నారు. ఎ, బి, జనరల్ షిఫ్టులో మెయిన్‌గేటు వద్ద ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి శుభాకర్ సాహు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ఇకనైనా కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. కార్మిక నాయకులు ఉరుకూటి బాబూరావు, కొల్లి దేముడు, జీటిపి ప్రకాష్, పీవీఎస్ రాజు, బి బాబూరావు, బి రవీంద్రబాబు,ఎస్ జగన్నాధరావు, వారాడ ఆనందరావు, టి భాస్కరరావు, జె రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సమ్మెలో కేవలం నాయకులు మాత్రమే పాల్గొనగా, సుమారు 80 శాతం కార్మికులు, ఉద్యోగులు విధులకు హాజరైనట్టు అధికారులు తెలిపారు.

లోకేశ్ శంఖారావాన్ని జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు


గోపాలపట్నంలో సభా స్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు, ఏసీపీ

▸▸ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఫిబ్రవరి 16: గాజువాకలో ఈ నెల 19న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేశ్ నిర్వహించనున్న శంఖారావాన్ని విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గాజువాక లంకా మైదానంలో సభ జరుగుతుందన్నారు. వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి చేయలేదని, పాలనంతా విధ్వంసంతోనే కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న శంఖారావంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీని వాసరావు, రౌతు శ్రీనివాసరావు, నాయకులు పులి వెంకటరమణారెడ్డి, శివప్రసాద్, బలగ బాలునాయుడు, గోమాడ వాసు పాల్గొన్నారు.

సభకు ఏర్పాట్ల పరిశీలన

గోపాలపట్నం: ఈ నెల 18న సాయంత్రం స్థానిక బంక్ కూడలిలో నిర్వహించనున్న నారా లోకేశ్ శంఖారావం సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏసీపీ సూచనలిచ్చారు. శంఖారావ సభను జయప్రదం చేయాలని గణబాబు పిలుపునిచ్చారు. సభ నిర్వహణ తదితర విషయాలపై నేతలతో చర్చించారు.

టీడీపీ- జనసేన కూటమి విజయం తథ్యం

జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు

ఉక్కుటౌన్‌షిప్‌లో కార్యాలయం ప్రారంభం

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 16: రానున్న ఎన్నికల్లో జనసేన- టీడీపీ కూటమి విజయం తథ్యమని జనసేన పీఏసీ సభ్యులు కోన తాతారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో జనసేన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్మార్గ వైసీపీ పాలన అంతం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అన్ని రంగాలను నాశనం చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. 78వ వార్డు జనసేన అధ్యక్షుడు గొలకొటి


టౌన్‌షిప్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోన

సోమన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు గడసాల అప్పారావు, దల్లి గోవిందరెడ్డి, గంధం వెంకటరావు, మూక షాలిని, పత్తి రామలక్ష్మి, గవర సోమశేఖర్ పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలో చేరికలు..

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పరిధి ఉక్కు నిర్వాసిత కాలనీ కొత్తూరుకు చెందిన 50 మంది వైసీపీ కార్యకర్తలు శుక్రవారం జనసేన గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరందరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన సిద్ధాంతాలు, మెరుగైన సమాజాభివృద్ధికి పవన్ కల్యాణ్ చేస్తున్న కృషిని గుర్తించి జనసేనలో చేరినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన నేతలు దుల్ల రా మునాయుడు, దాసరి త్రినాథ్, కరణం కనకారావు, గవర సోమశేఖర్, పామల వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

1100 రోజులకు చేరిన ఉక్కు దీక్షలు

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 16: ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సీహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు. కూర్మన్నపాలెంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, వామపక్ష నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు 1100 రోజుకు చేరుకున్నాయి. ఈ శిబిరంలో ఆయన కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ ఉక్కు ప్రైవేటీకరణ యత్నాలను రాజకీయ పార్టీలు ఖండించాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ గాందేయవాదాన్ని బలపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆమార్గంలో జరుగుతున్న పోరాటాలను కూడా పరిగణలోనికి తీసుకోవాలన్నారు.ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కును ప్రైవేటీకరిస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి నూకలు చెల్లే సమయం ఆసన్నమైందన్నారు. పోరాట కమిటీ కో కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగాలతో వచ్చిన ఉక్కు కర్మాగారాన్ని విక్రయించేది ఎవరని ప్రశ్నించారు. నాయకులు నీరుకొండ రామచంద్రరావు,కెఎస్ఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు, జె.రామకృష్ణ, దొమ్మేటి అప్పారావు,పరందామయ్య, సన్యాసిరావు, బొడ్డు పైడిరాజు, మస్తానప్ప, గంధం వెంకటకావు, జెర్రి పోతుల ముత్యాలు,విళ్ల రామ్మోహన్ కుమార్, నమ్మి సింహాద్రి, జి.ఆనంద్, వేములపాటి ప్రసాద్, గంగవరం గోపి, కాంద్రేకుల శ్రీను, యు. రామస్వామి, పి.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు. కూర్మన్నపాలెం జంక్షన్లో రాస్తారోకో, ధర్నాలు నిర్వహిస్తారన్న సమాచారంతో ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో దువ్వాడ, స్టీట్ ప్లాంట్, పెదగంట్యాడ పోలీసులు మోహరించారు. ఉదయం 9నుంచి సాయంత్రం 6 గంటలు వరకు కార్మికులను తరలించేందుకు పోలీస్ వ్యాన్‌లతో సిద్ధంగా ఉన్నారు. ధర్నాలు లేకపోవడంతో నిష్క్రమించారు.


ఉక్కు దీక్షల్లో పాల్గొన్న ఉద్యోగులు

శారదా పీఠంలో ఘనంగా సూర్య జయంతి

పెందుర్తి, ఫిబ్రవరి 16: చినముషిడివాడ శారదాపీఠం వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రథసప్తమి సందర్భంగా సూర్యారాధన, అరుణ పారాయణం, సౌరహోమం చేశారు. స్వయంజ్యోతి మండపంలో పీఠాధిపతి స్వరూపానందేంద్ర హారతులిచ్చారు యాగశాలలో లక్షమూల మంత్ర రాజశ్యామల యాగాన్ని నిర్వహిస్తున్నారు. మన్యుసూక్త వనదుర్గా హోమాలు నిర్వహించారు. చంద్రమౌళీశ్వరులకు పీఠార్చన చేశారు. సాయంత్రం భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి కల్యాణం జరిగింది. యాజ్ఞవల్క్య పరిషత్ సూర్యదేవాలయంలో రథసప్తమి జరిగింది. భక్తులు క్షీరాన్నంనివేదన చేశారు. సుజాతనగర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యునికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పాత పెందుర్తి శివాలయంలో రథసప్తమి పూజలు జరిగాయి.

తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీవారి పల్లకిసేవతో పాటు రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన సూర్య ప్రభ వాహనంపై ఉత్సవ విగ్రహాన్ని ఆశీనులను చేసిన వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవ ప్రారంభించారు. ఈ వేడుకల్లో దివ్యక్షేత్రం పాలకమండలి సభ్యులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి జంక్షన్: కాకానీనగర్‌లోని సూర్యనారాయణస్వామి ఆలయంలో స్వామికి పంచామృతాభిషేకాలు, భక్తులు ప్రసాదాలు చేసి నివేదన చేశారు.

వేపగుంట: వేపగుంట సీతారామాలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ పరిసరాల్లో సీతారామ పరస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు గంట్ల దే ముడు, ముత్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి పూజలు

ఆటోనగర్: జీవీఎంసీ 70వ వార్డు చట్టివానిపాలెం లోని శ్రీ సూర్యభగవానుడి ఆలయంలో శుక్రవారం రథసప్తమిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు కి శోర్ శర్మ, ఆలయ ధర్మకర్త మేడిశెట్టి వెంకటరమణల పర్యవేక్షణలో స్వామివారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆవు పిడకలపై క్షీరాన్న పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు.


సూర్యారాధన చేస్తున్న వేద పండితులు


షీలానగర్‌లో సూర్యప్రభ వాహనంపై స్వామి ఉత్సవం


వేపగుంటలో స్వామికి పూజలు


చిట్టివానిపాలెంలో స్వామికి ప్రసాదం సిద్ధం చేస్తున్న భక్తులు

ముఖ్యమంత్రి వస్తున్నారని..!


డివైడర్ మధ్యలో తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

పెందుర్తి, ఫిబ్రవరి 16: శారదాపీఠం వార్షికోత్సవాలకు సీఎం వస్తున్నారని చినముషిడివాడ ఆర్చి నుంచి శారదా పీఠం వరకు రోడ్డు డివైడర్ సుందరీకణ పనులు చేపట్టారు. డివైడర్ మధ్యలో మట్టిని తీసి ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటుతున్నారు. ఈ క్రమంలో ఇక్కడ ఏపుగా పెరిగిన చెట్లను పీకేస్తున్నారు. డివైడర్ మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తున్నారు. రెండు రోజులుగా నగరంలోని పారిశుధ్య కార్మికుల్లో అధికశాతం మంది ఇక్కడే పనిచేస్తున్నారు. రోడ్డును సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

నేటితో ముగియనున్న షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం


బాబా విగ్రహం ఊరేగింపు

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 16: జీవీఎంసీ 86వ వార్డు శాతవాహన నగర్‌లో శ్రీషిర్డీ సాయి ఆలయ 19వ వార్షికోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దత్త సాయి మందిర కమిటీ భజన బృందం ఆధ్వర్యంలో 216 గంటల అఖండ భజన నిర్వహించారు. శుక్రవారం దత్త సాయినాథునికి పంచామృత, ఫలోధక, సుగంధ, సువర్ణ, నవరత్న సహిత ఏకాదశ కలశాభిషేక పూజలు అర్చకులు ఇరగవరపు వేంకట శ్రీధర్ చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో సాయినాథుని ఊరేగింపు జరిగింది. వార్షికోత్సవ ముగింపు సందర్భంగా శనివారం క్షీరాభిషేకం, మహా అన్నసమారాధన నిర్వహించనున్నారు.

మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

మల్కాపురం, ఫిబ్రవరి 16 : కోరమాండల్ ఎరువుల కర్మాగారం సౌజన్యంతో లెక ఫౌండేషన్ నేతృత్వంలో స్థానిక గుల్లలపాలెంలో మహిళలకు బ్యూటీషన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్టు కర్మాగారం ఉన్నతాధికారి రెడ్డిపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం శిక్షణ ప్రారంభించి మాట్లాడారు. సంస్థ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సంస్థ అధికారులు నాగరాజు, వెంకటరమణ, సీఎస్ఆర్ ప్రతినిధి ధర్మాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

పరిశ్రమల కాలుష్యాన్నిపట్టించుకోరా?


మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్

మల్కాపురం, ఫిబ్రవరి 16: పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలు విడిచిపెడుతున్న కాలుష్యంతో ప్రజలు ఆరోగ్యపరంగా నష్టపోతున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీహరిపురంలోని జీవీఎంసీ మైదానం వద్ద కోరమాండల్ కాంట్రాక్ట్ వర్కర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంతంలో అనేక మంది వ్యాధులతో బాధపడుతున్నారని, అయినా చర్యలు లేవన్నారు. పరిశ్రమలలో కార్మికులు గాయపడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ స్థితిలో పరిశ్రమలన్నీ కలిసి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాండ్రంగి జయరాజునాయుడు, దేవర అప్పలరాజు, నిమ్మలపూడి వెంకటేశ్వరరావు, బంగారు రాజు, పిలక గోపి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కుట్టుమిషన్లు పంపిణీ

శ్రీనగర్, ఫిబ్రవరి 16: పేదలకు సేవ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని టీడీపీ రాష్ట్ర నాయకులు పప్పు రాజారావు అన్నారు. శ్రీనగర్‌లో సీఎల్‌సీ సంస్థ చైర్మన్ బిషప్ మహంతి ఆధ్వర్యంలో శుక్రవారం పేదలు, నిరాశ్రయులైన మహిళలకు 100 మందికి కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుధీర్ మహంతి, ఆల్‌ఫ్రెడ్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే తిప్పల


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 16: సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. వడ్లపూడి, కణితిలో శుక్రవారం రోడ్లు, డ్రైనేజీలు, తదితర పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొండా జగన్, ప్రగడ వేణుబాబు, విజయరామరాజు, రాజన్‌రాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఆడారి ఆనంద్‌కు అభినందనలు


ఆనంద్‌తో కాపు సంఘం నాయకులు

ఎన్.ఎ.డీ జంక్షన్ ఫిబ్రవరి 16: జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో కాపు కల్యాణ మండపం నిర్మిస్తున్నారు. దీనికి రూ.2 కోట్లు సమకూర్చడంలో కృషిచేసిన పశ్చిమ నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ ఆడారి ఆనంద్‌కుమార్‌ను జీఎంసీఎం కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో కాపు సంఘ నేతలు కలిసి అభినందనలు తెలిపారు.

వైసీపీ నేత జయరాజ్‌పై చర్యలేవీ: బండారు


ఎస్ఆర్‌పురం దువ్వకొండ క్వారీని పరిశీలిస్తున్న బండారు

పెందుర్తి, ఫిబ్రవరి 16: మండలంలోని ఎస్ఆర్‌పురంలో దువ్వకొండ క్వారీలో అనధికారిక తవ్వకాలు జరిపి ప్రకృతి సంపద తరలించుకుపోయిన వైసీపీ నేతపై చట్టపరమైన చర్యలకు అధికారులు ఎందుకు వెనకాడుతున్నారని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ నిలదీశారు. దువ్వకొండ క్వారీని శుక్రవారం టీడీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్వారీలో కార్మికులు సొసైటీగా ఏర్పడి 50 ఏళ్లుగా పనులు నిర్వహిస్తుంటే దుర్మార్గపు ప్రభుత్వం వారిని ఆపేసిందన్నారు. రౌడీషీటర్‌గా కేసున్న జిన్నాల జయరాజ్ కొందరిని భయపెట్టి మట్టి, రాయి దోపిడీ చేశారని ఆరోపించారు. గ్రావెల్ దోపిడికి పాల్పడమమే కాకుండా చదును చేసిన యయప్రాంతాన్ని ఆక్రమించి విక్రయిస్తున్నా అధికారుల చర్యల్లేవన్నారు. ఈ అరాచకాలపై అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. మైనింగ్ అక్రమాలకు వీఆర్వోవో ఎందుకు అడ్డుకట్ట వేయలేదన్నారు. పత్రికల్లో వార్తలు వస్తేనే స్పందిస్తారా అన్నారు. ఆయన వెంట జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, కరక దేవుడు, రెడ్డి నారాయణరావు, వేగి పరమేశ్వరరావు, కునిగంటి కనకరాజు, జక్కుల రాజశేఖర్, దూది రమణ, యర్ర రమణ ఉన్నారు.